మనం
అనంతపురం
ఆదివారం | 7 | జనవరి | 2018 | పేజీలు : 16

''మనం'' అందరి మనసు గెలవాలి



మనం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

- మంత్రి కాలవ శ్రీనివాసులు
- మనం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి కాలవ

2 లో

జన్మభూమిలో

రాజకీయ రగడ

- టీడీపీలో ఆధిపత్య పోరు
- జన్మభూమి సభల్లో ప్రోటోకాల్ వివాదం
- ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల మధ్య పొసగని సయోధ్య
- ఎవరికీ చెప్పలేక, తలలు బాదుకుంటున్న యంత్రాంగం

ఈ ఏడాదిలో ఎన్నికలు రానున్న తరుణంలో చేపట్టిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక కావాల్సిన జన్మభూమి సభలు అధికార పార్టీలో ఆధిపత్య రాజకీయాలకు వేదికలయ్యాయి. ఆ పార్టీలో గ్రూపు రాజకీయాలు తారస్థాయికి చేరిన నేపథ్యంలో ఈ పరిస్థితి తలెత్తింది. ఇతర పార్టీ తరపున గెలిచి టీడీపీలో చేరిన చోట, ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధులున్న చోట ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. సభల్లో అంతా తామై వ్యవహరిస్తుండడం వివాదాలకు ఆజ్యం పోస్తోంది. ప్రజాప్రతినిధులను కాని వారిని వేదికపైకి ఎలా ఆహ్వానిస్తారంటూ నిలదీస్తుండడంతో ఏం చెప్పాలో తెలియక అధికారులు తలలు బాదుకుంటున్నారు. (అనంతపూరం బ్యూరో)

వివరాలు 2 లో..



జన్మభూమిలో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా (ఫైల్)

పల్లెలనూ ప్రగతి పథంలో

నడిపించేందుకు ప్రభుత్వం కృషి

మంత్రి పరిటాల సునీత

- అంగన్‌వాడీ భవనాలు, కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు ప్రారంభం
- సామూహిక సీమంతాల్లో పాల్గొన్న మంత్రి

2 లో



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పరిటాల సునీత

ఎందుకొచ్చారు సారూ.. మా ఊరికి..!



అధికారులను నిలదీస్తున్న గ్రామ ప్రజలు

గుమ్మఘట్ట, జనవరి 06, మనంన్యూస్ : మండలంలోని రంగసముద్రం గ్రామంలో ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని సర్పంచ్ అనుసూయమ్మ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామంల్లో 75 మరుగుదొడ్లు నిర్మించామని ఎంపీడీఓ మునయ్య తెలిపారు. 15 మంది సాధకార మిత్రలు ఉన్నా ఒక్కొక్క సభ్యునికి 35 కుటుంబాలు తీసుకున్నారు. ఏఈఓ ఆంజినేయులు మాట్లాడుతూ.. రైతులు సబ్సిడీ విత్తనాలు అందజేశామన్నారు. మండలంలోని 650 కోట్ల రుణమాఫీ చేశామన్నారు. ఒక రంగసముద్రంలో 7854252 రూపాయలు అందజేశామన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... అధికారులు అబద్ధాలు చెబుతున్నారని.. మేము రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ కోసం.. కార్యాలయాల చుట్టూ తిరిగి.. తిరిగి చెప్పులు అరిగిపోయాయన్నారు. అయితే అధికారులు మాత్రం ఇంత చేశాం.. అంతా చేశాం.. అని గొప్పులు చెబుతున్నారంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు సమాధానం చెబుతూ పెడింగ్‌లో ఉన్న ఇన్‌పుట్ సబ్సిడీ, రుణమాఫీ త్వరలో మీ ఖాతాల్లో చేరుతుందని హామీ ఇచ్చారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ.. స్కూల్‌లో చదివే బాలికలు 18వ సంవత్సరాలు నిండిన తరువాత వివాహం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మునయ్య, ఎంఈఓ ఓబుళపతి, ఏఈఓ ఆంజినేయులు, ఎంపీపీ పాలయ్య, మాజీ ఎంపీపీ గిరిమల్లప్ప, అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మరువ పారుతున్న బుక్కపట్నం చెరువు



జలహారతినిర్వహిస్తున్న చీఫ్‌విప్ పల్లె

బుక్కపట్నం, జనవరి 6 మనం న్యూస్: జిల్లాలో నే అతిపెద్దదైన బుక్కపట్నం చెరువు పొంగి పొర్లుతూ మరువ సాగింది. మరువకు జలహారతి ఇవ్వడానికి ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లెరఘునాథ్‌రెడ్డి, కలెక్టర్ వీరపాండియన్ జలహారతి ఇచ్చారు. రైతులు, ప్రజలు చంద్ర బాబునాయడు బుక్కపట్నం చెరువుకు నీరు తెప్పింది చందుకు జన్మజన్మలకు రుణం తీర్చుకోలే మని, రైతులు ఆనందం వ్యక్తం చేశారు. చీఫ్‌విప్ మాట్లా డుతూ 2017 జనవరి 5న జన్మభూమి కార్యక్రమం లో పాల్గొ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు చెరువు వద్దకు వచ్చినప్పుడు కంపలతో నిండిన దాన్ని చూసి ముఖ్యమంత్రి ఎంతో మదన పడ్డారు. జన్మభూమి సభలో బుక్కపట్నం చెరువును నింపుతామని రైతులు, ప్రజలకు హామీని ఇచ్చారు. నేడు పొంగి పొర్లుతున్న బుక్కపట్నం చెరువుకు కారణం చంద్రబాబేనని పల్లెరఘునాథ్‌రెడ్డి తెలిపారు. మరువవద్ద

మిగతా 2లో...

''మనం'' అందరి మనసు గెలవాలి

అనంతపురం, జనవరి 6 మనం బ్యూరో : ''మనం'' దినపత్రిక అందరి మనసులు గెలవాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆకాంక్షించారు. 'మనం' పత్రిక యాజమాన్యం రూపొందించిన 2018 సంవత్సరం క్యాలెండర్‌ను రాయదుర్గంలో శనివారం మంత్రి కాలవ ఆవిష్కరించారు. 'మనం' క్యాలెండర్ అద్భుతంగా రూపొందించారని యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి పత్రిక తమకంటూ ఓ లైన్ పెట్టుకుని వాస్తవాలను ప్రజలకు అందించడంలో విఫలమవుతోందని ఆరోపించారు. పార్టీలకతీతంగా ఉన్నది ఉన్నట్లు పాఠకులకు నిజాలు అందించడంలో అన్ని పత్రికలకు భిన్నంగా 'మనం' ముందుండటం అభినందనీయమని ప్రశంసనీయ మని ప్రశంసించారు. ఈ ఒరవడి ఇలాగే కొనసాగిస్తూ.. అందరి పత్రిక గా ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకోవాలని సూచించారు. తాను కూడా ఒక జర్నలిస్టునేనని, జర్నలిస్టుల కష్టాలు, నష్టాలు తెలిసిన వాడిగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో కృషి చేస్తానని హామీనిచ్చారు. అనంతరం అక్కడికి వచ్చిన వారికి మంత్రి తన చేతుల మీదుగా క్యాలెండర్లు అందజేశారు. కార్యక్రమంలో మనం బ్యూరో ఇన్‌చార్జ్ వెంకటేష్, యాడ్స్ జిల్లా ఇన్‌ఛార్జ్ గోరంట్ల మస్తాన్, రాయదుర్గం డివిజన్ రిపోర్టర్ మహేష్, డివిజన్ పరిధిలోని 'మనం' పాత్రికేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెలనూ ప్రగతి పథంలో

నడిపించేందుకు ప్రభుత్వం కృషి



మంత్రిని సత్కరిస్తున్న గ్రామస్తులు

కనగానపల్లి, జనవరి 6 మనం న్యూస్ : గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించి ప్రతి పల్లెనూ ప్రగతి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన కృషి దేశానికే ఆదర్శమని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం కనగానపల్లి మండలం తగరకుంట పంచాయతీలో నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి పరిటాల సునీత హాజరయ్యారు. తొలుత తగరకుంట పంచాయతీలో ఒకొక్కటి రూ.7.50 లక్షలతో నిర్మించిన మూడు అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించారు. ఆ తర్వాత రూ.1.5 లక్షలతో నిర్మించిన మినీ అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. అలాగే రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. రూ.32లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. తదనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాల్లో పాల్గొని గర్భిణీ స్త్రీలకు పసుపు, కుంకుమ అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, పంచాయతీ కార్యాలయాలు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. తగరకుంట పంచాయతీలోని 1143 మంది రైతులకు గాను రూ.2.85 కోట్లు రుణమాఫీ మంజూరైందన్నారు. 1536 మంది రైతులకు రూ.3.6 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చామన్నారు. రైతు పథం కింద రెండు ట్రాక్టర్లు అందజేశామన్నారు. చంద్రన్న పసుపు, కుంకుమ కింద రెండు విడతల్లో 1275 మందికిగాను రూ.23.36 లక్షలు ఇచ్చామన్నారు. వడ్డీ మాఫీ కింద 46 సంఘాలకు రూ.10.5 లక్షలు ఇచ్చామన్నారు. డ్వాక్రా రుణమాఫీ కింద రూ.40.21 లక్షలు చేశామన్నారు. ఉన్నతి కింద 11 స్వయం సహాయక సంఘాలకు రూ.2.42లక్షలు ఇచ్చామని, స్త్రీ నిధి కింద 32 స్వయంసహాయక సంఘాలకు రూ.18.20 లక్షలు ఇచ్చామని, బ్యాంకు లింకేజీ కింద 53 స్వయం సహాయక సంఘాలకు రూ.2.25 కోట్లు ఇచ్చామన్నారు. అలాగే 6 మందికి రూ.10.47 లక్షలు చంద్రన్న బీమా కింద ఇచ్చామన్నారు. ఐడబ్ల్యూఎంపీ పథకం కింద 42 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.12.32లక్షలు ఇచ్చామని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జన్మభూమిలో రాజకీయ రగడ

అనంతపురం, జనవరి 6, మనం బ్యూరో: జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలతో పాటు 14 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అందులో అనంతపురం ఎంపీగా జేసీ దివాకర్‌రెడ్డి, హిందూపురం ఎంపీగా నిమ్మల కిష్టప్ప ఉన్నారు. 12 అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు గెలుపొందగా, కదిరి–చాంద్‌బాషా, ఉరవకొండ–వై.విశ్వేశ్వరరెడ్డి వైఎస్సార్‌సీపీ తరపున ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఆ తరువాత కదిరి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా టీడీపీలోకి చేరిపోయారు.

కదిరిలో పచ్చగడ్డి వేస్తే భగ్గు

చాంద్‌బాషా టీడీపీలో చేరికతో అప్పటి వరకు అక్కడ తిరుగులేని నాయకుడిగా ఉన్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట ప్రసాద్‌కు పక్కలో బల్లెం వచ్చి చేరినట్లైంది. ఇద్దరి మధ్య ఏమాత్రం పొసగడం లేదు. ఏ కార్యక్రమమైనా పోటాపోటీగా నిర్వహించడం అక్కడ పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలోనే జన్మభూమి రావడంతో ఇద్దరూ చెరో దిక్కున వెళ్తున్నారు. ఏకంగా జన్మభూమి సభల్లో కందికుంట పాల్గొంటూ అధికారులకు పలు అంశాలపై ఆదేశాలు జారీ చేయడం, ఫిర్యాదులందిన చోట మందలిస్తున్నారు. దీంతో ఏం చెప్పాలో తెలియక అధికారులు జుట్టు పీక్కుంటున్నారు. మరోవైపు చాంద్‌బాషా వర్గీయులు కందికుంటను ఏ విధంగా వేదికలపైకి ఆహ్వానిస్తారంటూ అధికారులను నిలదీసే పరిస్థితి. ఎమ్మెల్యే చాంద్‌బాషా పాల్గొన్న సభల నుంచి అదే పార్టీ తరపున గెలిచిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సైతం అర్ధాంతరంగా వెళ్లిపోతున్నారు. ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపుపై ఆ పార్టీ నాయకులను ఇంకొన్ని చోట్ల జనం నిలదీస్తున్నారు. అయితే వారు నోరు మెదపడం లేదు.

ఉరవకొండలోనూ అదే పరిస్థితి

ఉరవకొండ నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ పార్టీ నుంచి ఆయనకు తిరుగు లేదు. మరో వైపు టీడీపీ నుంచి పయ్యావుల కేశవ్ మండలి చీఫ్‌విప్‌గా కొనసాగుతున్నారు. ఆ నియోజకవర్గంలో తమకంటే తమకే ప్రాధాన్యం ఇవ్వాలంటూ రెండు పార్టీల నాయకులు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ పరిణామం అధికారులకు తలబొప్పి కట్టిస్తోంది. అటు ఎమ్మెల్యే, ఇటు మండలి చీఫ్‌విప్.. ఎవరినీ ఏమంటే ఏమొస్తుందో నని అధి కారులు మధనపడుతున్నారు. ఈ రాజకీయాల మధ్య తాము నలిగిపోతున్నామని వాపోతున్నారు.

స్థానిక సంస్థల ప్రతినిధులున్న చోటే ఇదే సమస్య

జిల్లాలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ తరపున గెలిచిన ఎంపీపీలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులున్న చోటా ఇదే పరిస్థితి నెలకొంది. కొన్ని చోట్ల అధికార పార్టీ తరపున మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్న చోట వారి భర్తలు అంతా తామై వ్యవహరిస్తున్నారు. ఏకంగా జన్మభూమి వంటి కార్యక్రమాల సమయంలోనూ వారే పెత్తనం చేస్తున్నారు. ఏకంగా వేదికలపై ఆశీనులవుతుండడంతో ప్రతిపక్ష పార్టీల వారు అడ్డుకునేందుకు ప్రయత్నించడం వివాదాలకు దారి తీస్తోంది. రెండు వర్గాల వారిని సర్దిచెప్పడం అధికారులకు పెద్ద సమస్యగా మారుతోంది. ప్రోటోకాల్ అంశం తమకు లేనిపోని సమస్యలు తెచ్చిపెడుతోందని పేర్లు రాయడానికి ఇష్టపడని కొందరు అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు.

సొంత పార్టీ వారే టార్గెట్

కాగా అధికార పార్టీ నాయకుల మధ్య ఆధిపత్య పోరు నేపథ్యంలో జన్మభూమి గ్రామసభలే వేదికగా పరస్పరం ఆరోపణలు చేసుకోవడం కూడా చర్చనీయాంశమవుతోంది. అధికార పార్టీ వారిపై ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరోపణలు చేయడం, లేదా ప్రతిపక్షంపై అధికార పక్షం వారు విమర్శలు చేయడం ఎక్కడైనా చూశాం. అయితే అధికార పార్టీ నాయకులే పరస్పరం అరోపణలు చేసుకుంటుండడం చూసి జనం విస్మయం చెందుతున్నారు. వారి తీరును తప్పుబడుతున్నారు. ఈ పరిణామాలన్నీ ఆ పార్టీ శ్రేణులను కలవరానికి గురి చేస్తున్నాయి.



మరువ వద్ద పరిశీలిస్తున్న ఎమ్మెల్యేపల్లెరఘునాథ్‌రెడ్డి



నీటితో కలకలలాడుతున్న చెరువు

మొదటిపేజి తరువాయి...

ఉత్సాహంతో చీఫ్ విప్ పల్లె రైతులతో కలిసి ఎంతో ఉత్సాహంగా జలకాలాటలు ఆడారు. ప్రజలు తండోపతండాలుగా మరువను చూడటానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతకాయల రవి, సర్పంచ్ యశోద, సుబ్రమణ్యం, సుబ్బారెడ్డి, ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులలో వెల్లివిరిసిన ఆనందం

హంద్రినీవా సుజల స్రవంతి ద్వారా బుక్కపట్నం చెరువుకు కృష్ణాజాలు చేరి పొంగి పొర్లడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసిగింది. శైలెం ప్రాజెక్ట్ నుండి ఎత్తిపోతుల పథకం ద్వార కృష్ణాజాలుజీడుపల్లికి చేరి అక్కడినుంచి కాలువ ద్వారా ప్రవాహంలో బుక్కపట్నం చేరగా శనివారం ఉదయం 8 గంటలకు చెరువునిండి పరవళ్లద్వారా నీరు పొంగి పొరిలింది. దశాబ్ద కాలం నుండి చిత్రావతినదికి నీటి ప్రభాహం లేక నదీ పరివాహక ప్రాంతంలో నీటి పట్టాలు అడుగంటి గత ఏడాది తాగునీటినిసైతం తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. గత ఏడాది జనవరి 4వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుక్కపట్నం గ్రామానికి జన్మభూమి గ్రామసభకు విచ్చేసి చెరువు పరిస్థితిని చూసి చలించిపోయారు. ముళ్లకంపలతో అడవిని తలపిస్తున్న చెరువును శుభ్రంచేయించాలని ఆదేశాలు జారీ చేసి ఏడాది లోపు చెరువుకు కృష్ణాజాలను విడుదల చేసి చెరువును నింపుతామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు నెలకొజుల్లోపు చెరువును శుభ్రం చేయించారు. గత ఏడాది జూన్‌లో చెరువుకు కృష్ణాజలాలు అరకొరగాచేరాయి. శ్రీశైలం ఎగువున వర్షాలు ఆశాజనకంగా కురవడంతో శ్రీశైలం ప్రాజెక్ట్ పరవల్లు తొక్కగా ఎత్తిపోతుల పథకంద్వారా కృష్ణాజలాలు అనంతపురం జిల్లాకు సమృద్ధిగా రావడంతో గత రెండు నెలల నుంచి కాలువద్వారా ప్రవహిస్తున్న నీటిని శనివారం ఉదయం నాటికి బుక్కపట్నం చెరువునిండి పరవల్లు తొక్కింది. శనివారం ఉదయం చెరువు నిండి మరువద్వారా నీరు పరవళ్లు తొక్కడంతో ఈ దృశ్యాలను చూడటానికి బుక్కపట్నం, కొత్తచెరువు పుట్టపర్తి మండలాల్లోని పలు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. బుక్కపట్నం చెరువు నిండి నీరు ప్రవహించడానికి నాలుగు మరవలు వుండగా అన్నింటి నుండి నీరు ప్రశహిస్తూ ధర్మవరం చెరువు వైపు వెళుతున్నాయి. బుక్కపట్నం నుంచి ధర్మవరం చెరువు ప్రవాహ మార్గం దాదాపు 30 కిలోమీటర్లువుండగా మద్యనగల చెక్‌డ్యాములు గుంతలువుండగా వాటికి నీరు చేరుతుండటంతో ఆయాగ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మనె పాలుగు రోజుల పాలు మరువల ద్వారా నీటి ప్రవాహం జరిగితే బుక్కపట్నం, ధర్మవరం మద్యగల ప్రాంతాలలో భూగర్భజలాలు పెరుగుదలతోపాటు తాగునీటి సమస్య తీరనుంది.



సాగుకు అందేలా....?

అనంతపురం జిల్లాలో అతిపెద్దదైన బుక్కపట్నం చెరువు కింద ఆయాకట్టు అధికారికంగా 2176 ఎకరాలువుండగా అనధికారికంగా మరో 1000 ఎకరాలు సాగులోకి రానుంది. గతంలో చిత్రావతినిది ప్రవాహం ద్వారా చెరువు నిండితో దాదాపు 3వేల ఎకరాలలో వరిపంట సాగు అయ్యేది. మొదటిసాగా హద్రినీవాద్వారా చెరువు నిండటంతో పంటల సాగుకు నీరు వదులుతారా అన్నది ప్రశ్నార్ధకంగావుంది. చెరువుల్లోకి పుష్కలంగా నీరు చేరడంతో పదుల సంఖ్యలో గ్రామాలలో భూగర్భజలాలు పెరిగాయి. చెరువు కిందగల ఆయకట్టుకు నీరు వదలాలని, ఫలితంగా వేలాది కుటుంబాలకు పనులతోపాటు తిండిగింజలుపండే అవకాశం వుందని ఆయకట్టుకు నీరు వదిలేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు. ఈ నెల 11న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకుడు కొత్తచెరువుకు వచ్చి బుక్కపట్నం చెరువులో జలహారతిలో పాల్గొంటున్నందున ముఖ్యమంత్రి దృష్టికి నీటిని విడుదల విషయంతీసుకెళ్లాలని ఈ ప్రాంత రైతులు ప్రజాప్రతినిదులను కోరుతున్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలు ఉపయోగించుకోవాలి



జన్మభూమి-మాఊరులో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

పెనుకొండ జనవరి06 మనంన్యూస్ : ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు. మండల పరిధిలోని మావటూరులో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం సర్పంచ్ సుదాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తోందన్నారు. చంద్రన్నబీమా పథకం పేదలకు వరం లాంటిందన్నారు. అదే విధంగా అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఫించన్లు, ఎన్‌టిఆర్ గృహాలను మంజూరు చేస్తామన్నారు. ఇప్పటి వరకూ అర్హులై ఉండి పథకాలు అందుకోనివారు అర్జీలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కర వేదికనే ఈ జన్మభూమి-మాపూరు కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శివశంకరప్ప,అన్నిశాఖల అధికారులు, జెడ్పిటీసీ నారాయణస్వామి, ఎంపిపి యశోదకేశవయ్య, మండల కన్వీనర్ శ్రీరాములు, ఇతర నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీస్ జిల్లా కార్యదర్శిగా సాకే ఓబులేసు



ఓబులేసుకు నియామక పత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

పామిడి, జనవరి 6 మనం న్యూస్ : ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శిగా పామిడికి చెందిన సాకే ఓబులేసును ఎంపిక చేశారు. ఈ మేరకు శనివారం అనంతపురం నగరంలోని ఆ సమితి కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి చిన్న పెద్దన్న జిల్లా కార్యదర్శిగా సాకే ఓబులేసుకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాకే ఓబులేసు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం, దళితుల సమగ్రాభివృద్ధి సమస్యల పరిష్కారానికై అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసే క్రమంలో మాదిగలందరికీ ఏకతాటిపైకి తెచ్చేలా చైతన్యపరుస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నల రవికుమార్, సంజీవులు, పసులూరు పెద్దన్న, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

ఎమ్మెల్యే ఉన్నం

కళ్యాణదుర్గం,జనవరి06,మనంన్యూస్ : మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమౌతుందని ఎంఎల్‌ఏ ఉన్నం హనుమంతరాయచౌదరి అన్నారు. గుంటూరు జిల్లా వినుకొండకు చెందిన శివశక్తి నీలీంజన్ పౌండేషన్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం పట్టణంలో ఉచిత మొక్కలు పంపిణీ చేశారు. ఈ వాహనాన్ని ఎంఎల్‌ఏ ఉన్నం హనుమంతరాయచౌదరి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజలకు కమీషనర్ వెంకటేశులు, ఏఎంసీచైర్మన్ రామాంజినేయులతో కలిసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ పర్యావరణంపై అవగాహన లేకపోవ డంతోనే కాలుష్యం లోపిస్తోందన్నారు. ప్రతిపౌరుడు ఇంటా మొక్కలను నాటుకుంటే పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందన్నారు. పర్యావరణం అంతరిస్తే భవిష్యత్తులో మానవమనుగడ ప్రశ్నార్ధకంగా మారే పరిస్థితులు నెల కొంటాయన్నారు. ప్రజాసేవలో భాగంగా శివశక్తి నీలాంజన్ పౌండేషన్ వారు కళ్యాణదుర్గంకు వివిధ రకాల 5వేల మొక్కలను ఆప్రాంతం నుండి తీసుకొచ్చి ఉచితంగా



మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉన్నం

పంపిణీ చేస్తున్నారన్నారు. ప్రతిమొక్క పెంచే విధంగా ప్రజలు బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ రామాంజినేయులు, శివశక్తి నీలాంజన్ ఫౌండేషన్ మేనేజర్ రజేష్ బాబు, లీలాకృష్ణ,రామానాయుడు, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వధ్యేయం



బాండ్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ

- అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తింపజేస్తున్నాయి
- జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి,

చెన్నేకొత్తపల్లి, జనవరి 6 మనం న్యూస్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసి ప్రజల సంక్షేమమే రాష్ట్ర సంక్షేమంగా భావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన కొనసాగిస్తున్నారని, చెన్నేకొత్తపల్లి మండల జెడ్పిటిసి వెంకట్రామిరెడ్డి న్నారు. శనివారం మండల కేంద్రంలో వెంకటంపల్లి గ్రామం లో జన్మభూమి మాఊరు కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరమణపల్లి పంచాయతీ కేంద్రాల్లోని గ్రామాలకు సిసి రోడ్లు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఎలు రైతులకు రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడి, ఎన్టీఆర్ గృహాలు పింఛన్లు చెక్ డ్యాములు తదితర సంక్షేమ పతకాలతో ప్రజలకు సేవలు చేస్తున్నదన్నారు అనర్హులుగావుండి ప్రభుత్వ పథకాలను నోచుకోని వారికి పార్టీలకు అతీతం గా ప్రతి ఒక్కరికి లబ్దిచేకూరుతస్తామన్నారు. అనంతరం ఎంపిపి అంకీ అమరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రుణమాఫీ, అంగన్‌వాడీ భవనాలు, హంద్రినీవా



సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

కాలువద్వార చెరువకులు నీటిని రప్పించి న ఘనత మంత్రి సునిత, ముఖ్య మంత్రిదేనాన్నరు. అనంతరం మండల కన్వీనర్ రామకృష్ణ మాట్లాడుతూ జన్మభూమి, మాఊరు కార్యక్రమం ముక్యదుద్ధేశంతో గత మూడున్నర సంవత్సరాల నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమమ పథకాలు వివ రాలను ప్రజలకు తెలియజేసి అర్హులైవుండి ప్రభుత్వ పథకాలను నోచుకోని వారిన ఉండి దరఖాస్తులు స్వీకరించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం కృషిచేయడానికి జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నదన్నారు. ఈ గ్రామసభలకు ప్రజలు పెద్దెత్తున హాజరయ్యారు. జెడ్పి పాఠశాల విద్యార్థుల చేత కోలాంట ం తదితర సాసంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎసిడిపిఓ లీలా విజయకుమారి ఆద్వర్యంలో అగన్‌వాడీ శఖకు సంబందించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వీటిని అధికారులు, తహశీల్దార్ నారాజు, జెడ్పిటిసి, ఎంపిటిసి అంకి అమరేంద్రం, కన్వీనర్ రామకృష్ణరెడ్డిలు పరిశీలించి సం తృప్తిని వ్యక్తం చే శారు. అంగన్‌వాడీసూపర్‌వైజర్ లక్ష్మిదేవి ఎసిడిపిఓ లీలా వాజయకుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం జన్మభూమి సభలో మహిళలకు బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర్యకమంలో తహశీల్దార్ నాగరాజు, ఎంఇఓ రాజశేఖర్, నాయకులు లక్ష్మయ్య, ఇఓఆర్‌డి విజయలక్ష్మి, మాజీ కన్వీనర్ శ్రీరాములతోపాటు నాయకులు, ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

ఓనంపల్లిలో జన్మభూమి

జన్మభూమి, మా ఊరుకార్యక్రమంలో బాగంగా శనివారం ఎంపిడిఓ రామాంజినేయులు ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు కారక్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సందోశాన్నిసభలో చద ఇవి వి నిపించారు. అనంతరం ప్రభుత్వం అమలు చే స్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ సమావేశాల్లో డిప్యుటి తహశీల్దార్ వరప్రసాద్, ఆర్ఐ హరిప్రసాద్, ఆర్‌డబ్ల్యుస్ వర్క్ ఇన్స్‌స్పెక్టర్ గోవిందు. హౌసింఘ వర్క్ ఇన్స్‌స్పెక్టర్ విశ్వనాథ్, ఎపిఎం వరప్రసాద్, ఎఇఓ అవోక్, పశువైద్యాధికారి ప్రకాష్, ఎంపిటిసి గాయిత్రీ, నాయకులు పెద్దన్న శంక, నాగేష్, ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

నేడు తోలు బొమ్మలాట

అనంతపురం టౌన్, జనవరి 6 మనం న్యూస్: నగరంలోని లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రాచీన కళ తోలు బొమ్మలాట ప్రదర్శన, కూచిపూడి నాట్య ప్రదర్శన ఉంటుందని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నరసింహులు యాదవ్ తెలిపారు. ఈ ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి తనయుడు, యువనేత జేసీ పవన్‌తోపాటు డీఎస్పీ వెంకటరావు హాజరవుతారని తెలిపారు. కావున నగర ప్రజలు, కళాకారులు, కళా పోషకులు వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా సామూహిక సీమంతాలు



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల, జనవరి 6 మనం న్యూస్: హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో మండలంలోని వడిగేపల్లి, రెడ్డిచెరువుపల్లి గ్రామాల్లో శనివారం గర్భిణీలకు సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పిటిసి ఇందిరమ్మ సర్పంచ్‌సుశీలాబాయి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీలా సౌభాగ్యవతి, సారమ్మ, ంగన్‌వాడీ సిబ్బంది పాల్గొని సామూహిక సీమంతాలు నిర్వహించారు. వారికి సాంప్రదాయపద్ధతిలో చీరలు పండ్లు పంపిణీ చేశారు. అలాగే అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

రూ.8,300లు స్వాధీనం



గోరంట్ల, జనవరి 6 మనం న్యూస్: పట్టణంలోనియం డాలబండ వీదిలో శనివారం సాయంత్రం పేకాట ఆడు తున్న ఆరు మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్దనుంచి రూ.8300లు నగదును స్వాదీనం చేసుకున్నామని ఎస్‌ఐ సుధాకర్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా మండలం లో ఎక్కడైనా సరే మట్కా, పేకాట, జూదం లాంటివి ఆడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా నిర్బయంగా పోలీసులకు సమాచారం అందిం చాలన్నారు. వారి వివరాలను గోప్యంగా వుంచుతామన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలకు

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ఓసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్రా జయవర్ధన్ రెడ్డి డిమాండ్

అనంతపురం టౌన్, జనవరి 6 మనం న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఓసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్రా జయవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక సప్తగిరి సర్కిల్‌లో పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జయవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన మంత్రి నారాయణ మీద కానీ, ఇతర కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై ఇంత వరకు ఏ కేసులు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలను విచ్చలవిడిగా ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యను, పాఠశాలలను నిర్వీర్యం చేయాలని పూనుకుందని ఆరోపించారు. ఇంత మంది విద్యార్థులు ప్రాణాలు పోగొట్టుకుంటుంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నోరు మెదపకపోవడం సిగ్గుచేటన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్నాయని, రూ.లక్షలాది ఫీజులు తీసుకుని కనీస సదుపాయాలు కల్పించలేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే కార్పొరేట్ విద్యాసంస్థల పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నారాయణ, ఇతర కార్పొరేట్ విద్యాసంస్థలను జాతీయం చేయాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో బట్టీ చదువులు నేర్పుతున్నా రని ఆరోపించారు. అర్హత లేని ఉపాధ్యాయులను నియమించుకుని వ్యాపార సముదాయాలలో విద్య వ్యాపారమే లక్ష్యంగా నడుపుతున్న విద్యాసంస్థలను వెంటనే వాటి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఓసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మురారి రాము, విద్యార్థి నాయకులు సమరసింహారెడ్డి, కార్తీక్, బసిరెడ్డి, వివేక్‌రెడ్డి, చెన్నారెడ్డి, గోపీకృష్ణ చౌదరి, హేమంత్, దేవా, భరత్, మహేంద్ర, మహేష్‌రెడ్డి, భార్గవ్, ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న ఓసీ విద్యార్థి సంఘం నాయకులు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి గ్రామసభలు

ఎంపీడీవో రమేష్‌బాబు




సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

తనకల్లు, జనవరి 6 మనం న్యూస్: మండల పరిధిలోని ముండ్లవారిపల్లి, దిగువతొట్లిపల్లి గ్రామాలలో శనివారం జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి కార్యక్రమని ఎంపిడిఓ రమేషబాబు అన్నారు. ఈ సంధర్భంగా మొదటగా జన్మభూమి ప్రతిజ్ఞ నిర్వహించి అనంతరం ఎంపిడిఓ రమేష్‌బాబు మాట్లాడుతు ప్రజలు తమ సమస్యలను నేరుగా సంబంధిత అధికారులకు తెలిపి సయస్యలను పరిస్కరించుకోవచ్చన్నారు. అలాగే తహశీల్దార్ లక్ష్మీనాయక్ మాట్లాడుతు ప్రజా సమస్యల పరిస్కారానికి అధికారులంత ప్రజల వద్దకే వచ్చామన్నారు. తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మభూమిపై సందేశాన్ని మన టి.వి. ద్వారా ప్రజలకు తెలియజేసి, చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థుల ఉపకారవేతనాలు పంపిణి చేశారు. అనంతరం గ్రామ పంచాయితీ డంఫింగ్‌యార్డు భవన నిర్మాణమునకు భూమి పూజ సర్పంచ్ దాతిక రవి, అధికారుల సమక్షములో నిర్వహించారు. గ్రామంలో నిర్మించుకున్న మరుగుదొడ్లను సర్పంచ్ ప్రారంభించారు. దిగువతొట్లిపల్లిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతాలు నిర్వహించారు. గర్భవతులను స్పెషల్ ఆఫీసర్ కొండలరావు, తహశీల్దార్ లక్ష్మీనాయక్‌లు ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సోంపాళ్యం నాగభూషణ, బాగేపల్లి చలపతి, శ్రీధర్, సర్పంచ్ సుబ్బన్న, ఎంఆర్‌పిఎస్ శంకర, రైతు సంఘం నాయకులు, అధికారులు ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రఫీమున్నీష, శాంతమ్మ, ఎఓ జోత్స్న, అనిశాఖల అధికారులు పాల్గోన్నారు.

ఫాస్ట్ ప్యాసింజర్ రైలును నడపాలి

దళిత హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాకే హరి



డీఆర్‌ఎంకు వినతి పత్రం ఇస్తున్న సాకే హరి

అనంతపురం, జనవరి 6 మనం న్యూస్: కేంద్ర రైల్వే సర్వీసుల ద్వారా ప్రజలు ప్రయాణించడానికి అనుకూలంగా రైళ్ల సదుపాయం విస్తరింపజేయాలని దళిత హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు సాకే హరి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు అనంతపురం రైల్వేస్టేషన్ విచ్చేసిన డీఆర్‌ఎంకు సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. రైల్వే బడ్జెట్‌లో పేదలకు అనుగుణంగా రైలు ప్రయాణ సౌకర్యం కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం సమకూర్చిన ప్రయాణం మాత్రం కష్టంగా ఉందన్నారు. గరీబు రైలు, రైలు ప్రయాణం సులువు అంటున్న పేద, వికలాంగులు, మధ్యతరగతి ప్రజలు ప్రయాణించడానికి కష్టతరంగా మారిందన్నారు. అనంతపురం నుంచి కదిరి, అనంతపురం నుంచి హిందూపురం, అనంతపురం నుంచి పక్క జిల్లా అయిన కర్నూలుకు ప్రయాణించేందుకు ప్రయాణ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రయాణం తప్పదన్నట్లు బస్సులలో ప్రయాణిస్తే పెరిగిన అధిక ఛార్జీలతో సతమతమవుతున్నారని వాపోయారు. జిల్లా కేంద్రానికి ఇరువైపుల నుంచి కూలీలు బతుకు దెరువు కోసం వస్తే సగం కూలీ ఛార్జీలకే సరిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాకు 9 డెమో రైలు కేటాయించినప్పటికీ నేటికీ అవి నడపకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా డీఆర్‌ఎం స్పందించి ప్రజల సౌకర్యార్థం పాస్ట్ ప్యాసింజర్ రైళ్లు నడపాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ముత్యాలు, మారుతీ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

కడప జోన్ నూతన సెక్రటరీగా చెన్నారెడ్డి

అనంతపురం, జనవరి 6 మనం న్యూస్: నేషనల్ మజ్దూర్ యూనియన్ నూతన కడప జోన్ సెక్రటరీ హిందూపురం డిపోలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చెన్నారెడ్డిని శనివారం కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామారావుతో కడప జోన్ ఈడీ కార్యాలయంలో పరిచయ కార్యక్రమం జరిగింది. చెన్నారెడ్డి హిందూపురం డిపో సెక్రటరీ, రీజనల్ నాయకుడిగా, రాష్ట్ర నాయకుడిగా పనిచేసి విశేష అనుభవం సంపాదించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి యూనియన్ నడిపించారు. కడప జోన్‌లోని అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలోని 37 డిపోల సమస్యలను అందరికీ అందుబాటులో ఉండి తీర్చగలనని, ముఖ్యంగా క్లరికల్, సూపర్‌వైజర్, ట్రాఫిక్ సెక్షన్లు, గ్యారేజీల పట్ల సమస్యల సాధనకు కృషి చేస్తానని హామీనిచ్చారు. మార్చి, ఏప్రిల్‌లో జరగనున్న గుర్తింపు ఎన్నికలలో కడప జోన్‌లోని 3 రీజియన్లలో క్లాస్ 6 గుర్తింపు తెస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎంయూ రాష్ట్ర నాయకులు పీవీ రమణారెడ్డి, శివారెడ్డి, హరిమోహన్, మద్దిలేటి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించాలి


ఫార్మాడీ విద్యార్థులకు మద్దతు తెలుపుతున్న ఆర్పీఎస్ఎస్

అనంతపురం టౌన్, జనవరి 6 మనం న్యూస్: ఫార్మాడీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు శనివారం రాయలసీమ ప్రజా సంరక్షణ సమితి (ఆర్పీఎస్ఎస్) మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఆర్పీఎస్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు షాకీర్ హుసేన్ మాట్లాడుతూ.. ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఫార్మాడీ విద్యార్థులు కొన్ని రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైందన్నారు. ఇప్పటికైనా ఫార్మాడీ విద్యార్థుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఆర్పీఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్పీఎస్ఎస్ విద్యార్థి విభాగం రాయలసీమ కన్వీనర్ మారుతీ, కో కన్వీనర్ చంద్ర యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజి, సురేష్, శ్రీనాథ్, మహేందర్‌రెడ్డి, ఓం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ నాయకుల ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న వెసైపీ నాయకులు

తనకల్లు, జనవరి 6 మనం న్యూస్: మండలపరిధిలోని చీకటిమానిపల్లికి చెందిన నజురుల్లా కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా మండల వైయస్సార్ సిపీ మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, కదిరి నియోజక వర్గపు సమన్వయ కర్త డా॥ పి.వి.సిద్దారెడ్డి దృష్టికితీసుకు వెళ్ళగా ఆయన స్పందించి మానవతా ధృపదంతో నజురుల్లాకు 10 వేలు రూపాయలు ఆర్థిక సహయమును శనివారం మండల కన్వీనర్ ద్వారా అందించారు. ఈకార్యక్రమంలో ఈశ్వరరెడ్డి, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.


తాగునీటి సమస్యను పరిష్కరించండి


జన్మభూమిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్, గ్రామస్థులు

గోరంట్ల, జనవరి 6 మనం న్యూస్: లోవోల్టేజి కారణంగా తీవ్ర తాగునీటి ఇబ్బంది నెలకొంటోందని, ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం కారణగ తీవ్ర ఇబ్బందులుప డుతున్నామని శనివారం మండలంలోని వడిగేపల్లి, రెడ్డిచెరువుపల్లిగ్రామాల్లో జరిగిన గ్రామసభలో సర్పంచ్ సుశీలాబాయి అధికారులు దృష్టికి తెచ్చారు. లోఓల్టేజి కారణంగా కొంత కాలంగా తీవ్ర తాగునీటి సమస్య నెలకొందని బిఎన్‌తాండా, వడిగేపల్లి తదితర ప్రాంతాల్లో పంచాయతీ మోటర్లు పనిచేయక ప్రజలు వ్యవసాయబోర్లు బావుల వద్దకు వెళ్లాల్సినపరిస్థితి ఏర్పడిందన్నారు. గిరిజనులు అంటే అధికారులకు అలుసా అంటూ ప్రశ్నించారు. అదేవిదంగా ప్రజా ప్రతినిదులు జాతీయ రహదారిలోని వడిగేపల్లి గ్రామానికి రోడ్డు మంజూరు చేశామని, చెప్పినా ఇంత వరకు రోడ్డునిర్మాణ పనులు ప్రారంభం కాలేదన్నారు. అదేవిదంగా వడిగేపల్లి పంచాయతీలో మరుగుదొడ్ల కోసం ఎన్నోమార్లు దరఖాస్తులు చేసుకున్నా ఇంత వరకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఉన్నతాధికారులు మాత్రం ప్రతి ఇంటికి మరగుదొడ్లు వేయించి స్వచ్ఛ గ్రామంగా మార్చలని చెబుతున్నా అధికారులు నిర్లక్ష్యం కారణంగా లబ్ధిచేకూరలేదన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అధికారిగాని, సిబ్బంది గాని ప్రజలకు అడిగిన సందర్భంల లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేందుకు కృషిచేయాలని కోరారు. దీంతో స్పెషల్ ఆఫీసర్, రత్నం, తహశీల్దార్ మసూద్‌వలీలలు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చూడటతోపాటు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించారని నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్‌డి అంజినప్ప, ఎఓ విజయభారతి ఏపిఎం వెంకటనారాయణ, ఐసిడిఎస్ సూపవవైజర్ సుశీలా సౌభాగ్యవతి, సారమ్మ, మెడికల్ ఆఫీసర్ బండిరాజా, జెడ్పిటిసి ఇందిరమ్మ, మండల ఉపాద్యక్షులు భాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్,ప్రొపరేటర్‌తోపాటు రెడ్డిచెరువుపల్లి జన్మభూమిలో సర్పంచ్ నిడిమామాడిప్ప, ఎంపిడిఓ ఆజాద్, ఆర్‌డబ్ల్యుస్ జెఇ ఓబులేష్, ఇరిగేషన్ గంగాదర్‌తోపాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ సుశీలాబాయి

ఉత్కంఠగా మండలస్థాయి కబడ్డీ పోటీలు


పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం


పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

గోరంట్ల, జనవరి 6 మనం న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండ ల స్థాయి కబడ్డిపోటీలు శనివారం ఉత్ఘంటగా జరిగాయి. ఈ పోటీలను గోరంట్ల బాలుర జట్టు విన్నర్స్‌గా, బూదిలి జట్టు రన్నర్స్‌గాను, మల్లాపల్లి విన్నర్స్‌గానుర, వానవొల్లు జట్టు రన్నర్స్‌గా, బాలికల విభాగంలో గోరంట్ల జట్టు విన్నర్స్, మండల పల్లి రన్నర్స్‌గాను గెలుపొందినట్లు ప్రధానోపాద్యా యులు ఫనిరాజు తెలిపారు. అదేవిదంగా విద్యా వికాసంపై ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిపై విద్యా ర్థులకు అవగాహన కల్పించామన్నారు. గెలుపొం దిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కబడ్డీపోటీల్లో పిడిలు రామ్మోహన్, రామ్‌ప్ర సాద్, రేఖ, పిఇటిలో అలివేలమ్మ, రామచంద్రదానా యక్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు

తాడిపత్రి, జనవరి 6, మనం న్యూస్ : ప్రతి రోజూ 18 గంటల పాటు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా క్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని గన్నెవారిపల్లి సర్పంచి చింబిలి వెంకటరమణ అన్నారు. శనివారం రూరల్ పరిధిలోని గన్నెవారిపల్లి కాలనీలో చంద్రన్నకానుక పంపిణీ చేశారు. పేదలు పండుగను సంతోషంగా చేసుకోవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి 7 వస్తువులతో ఉచితంగా సంక్రాంతి చంద్రన్న కానుకను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నా రని, దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజల వద్దకేపాలన తీసుకొచ్చి, ప్రజల వద్దకే అధికార యంత్రాంగాన్ని తీసుకొని వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేదిశగా చేపట్టిన కార్యక్రమం జన్మభూమి- మా ఊరు అని తెలిపారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి చేస్తున్నారని, ఆంధ్రరాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ప్రజలు కూడా పని చేసే వారికి పట్టం గట్టాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు చింబిలి ప్రసాద్‌నాయుడతో పాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


చంద్రన్న కానుకను పంపిణీ చేస్తున్న సర్పంచి చింబిలి వెంకటరమణ

ఉపాధ్యాయుడిగా
ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి, జనవరి 6, మనం న్యూస్ : పట్టణంలోని టైలర్స్‌కాలలో ఉన్న మున్సిపల్ పాఠశాలలో శనివారం ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఉపాధ్యాయుడిగా మారిపోయారు. జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన కార్యక్రమం అనంతరం అక్కడే ఉన్న పాఠశాలలోకి వెళ్లారు. పాఠశాల తరగతి గదులను పరిశీలించిన తరువాత విద్యార్థులతో మాట్లాడారు. కొన్ని ప్రశ్నలను విద్యార్థులకు వేశారు. తరువాత ఉపాధ్యాయులతో మాట్లాడారు.


పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి

దినఫలం (జనవరి 7)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

తలపెట్టిన పనులు నెరవేరుతాయి.ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి.ఆర్థికంగా పురోగతి సాధించే అవకాశాలున్నాయి. ఉద్యోగ పరిస్థితులు కూడా సానుకూలంగా ఉంటాయి.సహోద్యోగుల ఒత్తిడి పెరుగుతుంది.కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు.కానీ ఖర్చులు పెరిగి, ఒక్కోసారి అప్పులు చేయాల్సి వస్తుంది.పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నం అవుతారు.ప్రేమ వ్యవహారాల్లో ఆశించిన సహకారం లభించకపోవచ్చు.ఆరోగ్యం చికాకు కలిగిస్తుంది.ఉద్యోగ పరిస్థితులు నిరాశ కలిగిస్తాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఉద్యోగంలో పైఅధికారుల మెప్పు పొందుతారు.ఇష్టపడిన ప్రాంతానికి బదిలీ అయ్యే సూచనలున్నాయి.అదనపు బాధ్యతలు ఉంటాయి.ఆదాయం బాగానే ఉంటుంది.ప్రేమ, పెళ్లివ్యవహారాలకు అనుకూల సమయం.కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారం అవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఇష్టం లేని ప్రాంతాలకు బదలీ అయ్యే సూచనలున్నాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఖర్చులు అదుపు తప్పుతాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. బంధుమిత్రులు అవసరానికి ఆదుకోరు. ఓ కుటుంబ సభ్యుడి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. బంధుమిత్రులతో వాగ్వాదాలకు దిగకండి. ఆవేశకావేషాలకు ఇది సమయం కాదు. ఖర్చులకు కళ్లెం వేయాలి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ప్రేమ వ్యవహారాలు విజయవంతం కాకపోవచ్చు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఇంట్లో మనశ్శాంతి నెలకొంటుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. అర్ధాష్టమ శని కారణంగా తరచూ ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. కోర్టు కేసులు సంతృప్తికరంగా పరిష్కారం అవుతాయి. పని భారం బాగా పెరుగుతుంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఉద్యోగంలో తోటి ఉద్యోగులు తమ అవసరాలకు మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. రియల్టీ రంగంలోని వారికి కలిసి వచ్చే కాలం. ప్రయాణాలు ఎక్కువవుతాయి. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు చాలావరకు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టుగా ఉంటుంది.గృహ సమస్యలు చికాకు పెడతాయి.ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.శుభ కార్యాలకు సంప్రదింపులు జరుపుతారు.ప్రేమల్లో తొందరపడకండి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఉద్యోగం మారడానికి గట్టి ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగంలో చికాకులు పెరుగుతాయి. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. ప్రేమలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఇల్లు మారాలని నిర్ణయించుకుంటారు. స్థాన చలనానికి కూడా అవకాశం ఉంది. ఆదాయం బాగున్నా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి.పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ప్రయాణాలు చేయాల్సి రావచ్చు.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అన్ని విధాలా అనుకూలమైన సమయం. వృత్తి ఉద్యోగాలలో అనుకూలత ఉంటుంది. సమాజంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆదాయం పెరుగుతుంది. బంధు మిత్రులకు సహాయం చేస్తారు. పిల్లలకు సంబంధించి శుభ వార్తలు వింటారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆదాయానికి లోటు ఉండదు. అప్పులు తీర్చే ప్రయత్నం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. జీవిత భాగస్వామి ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మాజీ ఎమ్మెల్సీ మెట్టుగోవిందరెడ్డి

బొమ్మనహాల్, జనవరి 06, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తెలుగుదేశం పార్టీ పేదల బడుగు బలహీన వర్గాల పార్టీగా ప్రజలల్లో మమేకమవుతుందని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆనాడు చెప్పాడని ప్రజలు గుర్తించుకోవాలని మాజీ ఎమ్మెల్సీ మెట్టుగోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివారం బొమ్మనహాల్ మండలంలోని ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం దర్గహోన్నూర్, గోవిందవాడ గ్రామాల్లో పర్యటించి మాజీ ఎమ్మెల్సీ మెట్టుగోవిందరెడ్డి ప్రజలకు కార్యక్రమంగా సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ముఖ్యంగా దర్గహోన్నూర్ గ్రామాల్లో విద్యుత్ లైన్‌మాన్ లేడని విద్యుత్ లైన్‌మ్యాన్‌ను కేటాయించకపోవడంతో గ్రామ వ్యవసాయ రైతులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫీజు ఎగిరి పోయిందా ఆ రోజుంతా మోటర్లు బోర్లు నిలిపివేసి తమ సాగు చేసుకుంటున్న పంటలు పూర్తిగా ఎండిపోయే దశల్లో పంట నష్టం వాటిల్లితుందని కొందరు రైతులు మాజీ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకొచ్చారు. మాజీ ఎమ్మెల్సీ మెట్టుగోవిందరెడ్డి విద్యుత్ శాఖ ఎస్ఈతో ఫోన్‌లో అప్పటికప్పుడు మాట్లాడి సమస్య తీర్చేందుకు రైతులు బాటన స్పందిస్తూ కొత్త లైన్‌మాన్‌ను నియమించేందుకు అంగీకారం తెలుపుతూ అప్పటికప్పుడు సమస్య లేకుండా తీర్చారు. గ్రామాల్లో కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు, ప్రజలు ఇచ్చిన అర్జీలకు తగిన న్యాయం జరగలేదని గ్రామ సర్పంచ్ కేశప్ప ఎన్నిసార్లు మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కావడం లేదని నిజమైన అర్హులు నష్టపోతున్నారని నోడల్ అధికారి సనావుల్లా దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందిస్తూ ఎంపీడీఓ గంగన్న తగిన న్యాయం చేస్తామని ప్రజలకు చెప్పారు. గోవిందవాడ గ్రామాల్లో రేషన్ కార్డులు కోసం అర్జీలు ఇచ్చుకొన్న వారికి సంవత్సరాలు గడుస్తున్న రేషన్‌కార్డులు ప్రభుత్వం మంజూరు చేయలేదని చాలా మంది కుటుంబాలు రేషన్ సరుకులు పొందలేకపోయారని తహశీల్దార్ శివయ్యతో గోవిందవాడ గ్రామ ప్రజలు వాగ్వావాదానికి దిగారు. గ్రామాల్లో పశువైద్యశాల కల్గి వున్న వైద్యధికార్లు లేకపోవటం వల్లా గ్రామ రైతులు ప్రైవేట్ వైద్యులతో వైద్యసేవలు అధిక ఖర్చులు పెట్టి మూగ జీవాలను కాపాడుకోవాల్సి వస్తుందని గ్రామ సభ కార్యక్రమంలో అధికారులకు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కొన్ని కాలనీవాసులు పైపులైన్లు వేయడం జరిగింది. కొళాయిలు వేయాల్సిందిగా గ్రామ సర్పంచ్ కురబ పార్వతిని కోరారు. ఇందుకు ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీయర్ లక్ష్మీనారాయణ స్పందిస్తూ సభల్లో ప్రభుత్వ నిధులు మంజూరుకు నివేదికలు పంపామని నిధులు వచ్చిన వెంటనే సమస్యను తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంల్లో మాజీ ఎమ్మెల్సీ మెట్టుగోవింద రెడ్డి వెంట జెడ్పీటీసీ వాణి జగన్‌నాథ్‌రెడ్డి, డీసీ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్‌బాబు, ఎంపీపీ పార్వతి, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ మెట్టుగోవింద రెడ్డి

మెళవాయిలో విజయవంతంగా జన్మభూమి

పాఠశాలలో తాగునీటి సమస్యకు పరిష్కారం

మడకశిర, జనవరి 06, మనం న్యూస్: మడకశిర మండలంలోని మెళవాయి, కదిరేపల్లి గ్రామ పంచాయితీలో శనివారం సర్పంచ్ పుట్టమ్మ నారాయణగౌడ్ అధ్యక్షతన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బొజ్జప్ప, మండల యూత్ అధ్యక్షులు నాగరాజు, ఎంపీడీఓ శ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బొజ్జప్ప మట్లాడుతూ.. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇల్లు లేని వారికి ఇల్లు ఇస్తామన్నారు. అక్కడి నుండి మెళవాయి ప్రాథమికోన్నత పాఠశాల ప్రహారీ గేట్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అక్కడి నుండి కదిరేపల్లిలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో త్రాగునీటి సమస్య ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు తెలియపరచడంతో ఎంపీపీ పలువురు అక్కడికి చేరుకొని ప్రభుత్వం మంజూరు చేసిన చిన్న త్రాగునీటి ట్యాంక్‌ను ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెళవాయి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ లక్ష్మినారాయణ గౌడ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర పోరాట సమరయోధుడు రచయిత, సీనియర్ న్యాయవాది మెళవాయి గోవిందరెడ్డి దంపతులను ఎంపీపీ బొజ్జప్ప, ఎంపీడీఓ, గ్రామ పెద్దల సమక్షంలో శాలువ కప్పి పూలమాలతో సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ గోవిందప్ప, పాఠశాల ప్రదానోపాధ్యాయులు భూతన్న, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ వెంకటరమణ, స్పెషల్ ఆఫీసర్ పెంచులయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుధాకర్‌రెడ్డి, ఏఓ ముస్తాక్ అహమ్మద్, విద్యుత్ ఏఈ చిన్న కృష్ణయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



తాగునీటి ఏర్పాటును పరిశీలిస్తున్న ఎంపీపీ బొజ్జప్ప

జన్మభూమిలో ప్రజా సమస్యల పరిష్కారం

కణేకల్లు, జనవరి 06, మనం న్యూస్: ప్రజాసమస్యలు జన్మభూమిలో పరిష్కా రం అవుతాయని తాహశీల్దార్ వాణిశ్రీ అన్నారు. శనివారం కణేకల్లు మండల పరిధిలోని తుంబిగనూరు గ్రామంల్లో సర్పంచ్ మారెన్న అధ్యక్షతన ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీ ల్దార్ వాణిశ్రీ మాట్లాడుతూ.. జన్మభూమి కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించు కోవాలని అర్హులైన వారికి పింఛన్లు, పక్క గృహాలు, ఇస్తామన్నారు. చంద్రన్న కానుక, కొత్త రేషన్ కార్డు లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేవమ్మ, మాజీ ఎంపీటీసీ వాలం వెంకటే శులు, ఆర్ఐ పోతన్న, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ వాణిశ్రీ

మండలంలో రక్తదాన శిబిరం

బ్రహ్మసముద్రం, జనవరి 06, మనంన్యూస్: మండల కేంద్రంలోని ఎంఆర్సీభవనంలో ఆర్డీటీ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల నుండి మంచి మనుసుతో చాలా మంది రక్తదాన శిబిరానికి వేలాదిమంది వచ్చి రక్తదానం చేశారు. అదే విధంగా మండల విలేకరులైన సూర్య రిపోర్టర్ భాస్కర్, వార్త రిపోర్టర్ మనోహర్, చనమల్లప్ప, హనుమంతప్ప, తదితరులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి జ్యూస్, బిస్కెట్, భోజనం సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో సుమారు 53 మంది రక్తదానం చేశారు. ఆర్డీటీ ఏటీసీ శ్రీనివాసులు, సీఓ నారాయణస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహనతోనే ప్రమాదాల నివారణ

మూడేళ్లుగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం

ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తాం

అనంతపురం రేంజ్ డీఐజీ, ఎస్పీ

పంచ సూత్ర లోగో, సీడీల ఆవిష్కరణ

అనంతపురం, జనవరి 6 మనం ప్రతినిధి: రోడ్డు ప్రమాదాల తగ్గాలంటే ప్రజల్లో అవగాహన రావాలని అనంతపురం రేంజ్ డీఐజీ ప్రభాకర్‌రావు, జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్‌లు సంయుక్తంగా వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రూపొందించిన పంచ సూత్ర లోగో, లఘు చిత్రం సీడీలను శనివారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ.. ఇతర ప్రభుత్వ శాఖలతో కలిసి జిల్లా పోలీసు శాఖ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు చేపట్టిందన్నారు. దీనివల్ల గత మూడేళ్లుగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల మృతులు తగ్గాయన్నారు. 2015వ సంవత్సరంలో జిల్లాలో అన్ని రకాల రోడ్డు ప్రమాదాల్లో మొత్తం 690 మంది చనిపోయారన్నారు. అదే 2016లో 666కు తగ్గించారన్నారు. 2017 సంవత్సరంలో ఈ సంఖ్య 622కే పరిమితమైందన్నారు. జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు ఫలితాలనిస్తున్నాయన్నారు. ఇదే స్ఫూర్తినే ఈ ఏడాది కూడా కొనసాగించి మృతుల సంఖ్య 500కే పరిమితం చేస్తామన్నారు. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 1.30 లక్షలు మంది చనిపోతున్నారన్నారు. మన రాష్ట్రంలో సుమారు 8500 మంది మృత్యువాత పడుతున్నారన్నారు. మన జిల్లాలో మాత్రం ఏడాదికేడాది తగ్గిపోతూ ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుపరంగా పలు రకాల చర్యలు తీసుకుంటున్నారని, అందులో పంచ సూత్రాలు కీలకమైనవన్నారు. హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు వేసుకోవాలని, అతివేగం వద్దని, పరిమితికి మించి వాహనాలు నడపడం అనుమతి లేదని, మద్యం సేవించి నడపరాదని.. ఈ ఐదు అంశాలపై ప్రధాన దృష్టి సారించడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతున్నాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వివిధ రకాల చర్యలు చేపట్టామన్నారు. అంతకుమునుపు ఏడాదితో పోల్చితే గత ఏడాది రోడ్డు ప్రమాద మృతులు సంఖ్య 6.6 శాతం తగ్గాయన్నారు. క్షతగాత్రులు సంఖ్య 4.15 శాతం తగ్గించామన్నారు. పంచ సూత్రాలు రూపొందించి అమలు చేయడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయన్నారు. హెల్మెట్ పెట్టుకోకపోవడం, సీటు బెల్టు ధరించకపోవడం, పరిమితికి మించి ప్రయాణీకులను తరలించడం, అతివేగంగా వెళ్లడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అధిక శాతం రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నట్లు గుర్తించామన్నారు. వీటిని అధిగమించేందుకు పంచ సూత్రాలు రూపొందించి అమలు చేశామన్నారు. జాతీయ, రాష్ట్రీయ, జిల్లా రహదారులపై గత నవంబర్ 9వ తేదీ నుంచి హెల్మెట్ వాడకం తప్పనిసరిగా అమలు చేశామన్నారు. వీటన్నింటి వల్ల రోడ్డు ప్రమాదాలు, మృతులు తగ్గాయన్నారు. అంతేకాకుండా గ్రామీణులు సైతం హెల్మెట్ బాగా వాడుతున్నారన్నారు. ఈ ఏడాది కూడా రోడ్డు భద్రతపై ప్రధాన దృష్టిసారిస్తామన్నారు. అనంతరం లఘు చిత్రాన్ని ప్రొజెక్టర్ ద్వారా చూయించారు. హెల్మెట్ వాడకపోవడం వల్ల ఓ తండ్రి మృతి చెందడం.. ఆ బాధ అభం శుభం తెలియని చిన్నారి గుండెల్లో నిండి రోదించడం లాంటి సన్నివేశాలు ఆ లఘు చిత్రంలో ఆలోచింపజేశాయి. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో తయారు చేయించిన పంచ సూత్ర లోగో కలిగిన స్టిక్కర్లను డీఐజీ, ఎస్పీలు తమ వాహనాలకు అతికించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ మాల్యాద్రి, ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి, అనంతపురం డీఎస్పీ వెంకటరావు, లఘు చిత్రం రూపకర్తలు సునీల్, హైమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పంచ సూత్ర లోగో, సీడీలు ఆవిష్కరిస్తున్న దృశ్యం



లోగోను వాహనానికి అతికిస్తున్న ఎస్పీ

విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి

ఆర్పీఎస్ వ్యవస్థాపకుడు

జి.నాగరాజు

అనంతపురం న్యూ టౌన్, జనవరి 6 మనం న్యూస్: కరవుకు నిలయమైన అనంతపురం జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నగరంలోని సాయినగర్‌లో గల ఆ సమితి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థి కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, జీవో నెంబర్ 1 ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలు నడపాలని, అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉండాలన్నారు. ప్రొఫెసర్ నీరజారెడ్డి, ఐఏఎస్ చక్రపాణి కమిటీ నివేదికలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయులు, తాగునీరు, మరుగుదొడ్లు, క్రీడా మైదానం, విద్యుత్ సౌకర్యాలపై కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల అమలుకై దశల వారీగా ఉద్యమాలు చేపడుతామన్నారు. ఈనెల 9న విద్యాసంస్థలు బంద్, 11న ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేత, 17న డీఈవో, కలెక్టర్‌లకు వినతులు సమర్పించడం, 20న ప్రజాప్రతినిధులకు లేఖలు సమర్పించడం, 21న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశామన్నారు. అలాగే జూన్ పాఠశాలల ప్రారంభానికి ముందు వీటిని అమలుకు దశల వారీగా అన్ని వర్గాలను కలుపుకుని ఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమబాట చేపడుతామన్నారు. కార్యక్రమంలో సమితి జాతీయ నాయకులు విఠల్, రామతీర్థ, కిరణ్‌కుమార్, చక్రధర్ యాదవ్, వశికేరి రమేష్, బాలరాజు, జిల్లా అధ్యక్షులు సుధాకర్ యాదవ్, రామాంజనేయులు, ముత్యాలప్ప, కుంచెం రమేష్, ఆదినారాయణ, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగరాజు

ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వం ఇది: జేసీ

తాడిపత్రి, జనవరి 6, మనం న్యూస్ : ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వం ఇది అని, రాష్ట్రం ఆర్థికలోటు ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆటంకం లేకుండా చేస్తున్నట్లు ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని టైలర్స్‌కాలనీలో చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. ప్రభుత్వం అంటే వేరే లేదని ప్రజలందరూ కలిసి ఏర్పాటు చేసుకొన్నదే ప్రభుత్వం అని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందరికీ ఇళ్ల పథకం కింద నూతన టెక్నాలజీతో గృహా నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. లబ్ధిదారుడు ఇంట్లోకి చేరే సమయానికి భూగర్భ మురుగు నీటి సౌకర్యం, రోడ్లు, వీధి లైట్లువంటి వసతులు కల్పించి ఇళ్లు అప్పగించడం జరుగుతుందన్నారు. అయితే ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు వారి వాటా మొత్తం చెల్లించాలని, ఇళ్లు వారికి అప్పగించిన తరువాత వారు బ్యాంక్ కంతులను చెల్లించాల్సి ఉంటుందన్నారు. తక్షణమే లబ్ధిదారుని వాటా చెల్లించాలని చెల్లించని ఫక్షంలో వారి ఇంటిని రద్దు చేసి మరోకరికి అవకాశం కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ జిలాన్ బాష, కమిషనర్ శివరామక్రిష్ణ, కౌన్సిలర్ మంజుల, మాజీ మార్కెట్ ఛైర్మన్ బోగాతి నారాయణరెడ్డి, గన్నెవారిపల్లి సర్పంచి చింబిలి వెంకటరమణ, యస్వీ రవీంద్రారెడ్డితో పాటు పలువురు వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బీసీలకు ఏం చేశావు చంద్రబాబూ!?

మాజీ మేయర్ రాగే పరశురాం



మాట్లాడుతున్న మాజీ మేయర్ రాగే పరశురాం

అనంతపురం, జనవరి 6 మనం ప్రతినిధి: ఎన్నికలకు ముందు బీసీలకు అనేక రకాల హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేని చంద్రబాబు బీసీలకు ఏమి చేశావని మాజీ మేయర్, వైసీపీ నాయకులు రాగే పరశురాం ప్రశ్నించారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాఖపట్నంలో చంద్రబాబు మత్స్యకారులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఎన్నికల ముందు మత్స్యకారులను ఎస్టీ జాబితాలోకి చేరుస్తామని చెప్పి.. ఈరోజు ఈవిధంగా వ్యవహరించడం చంద్రబాబుకే చెల్లించిందన్నారు. ఎన్నికలముందు 600కు పైగా బీసీ మ్యానిఫెస్టో విడుదల చేసిన చంద్రబాబు.. నాలుగేళ్లలో బీసీలకు కేవలం రూ.10 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో వైఎస్ జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఏమి మాట్లాడాలో తెలియక ఏవేవో మాట్లాడుతున్నారన్నారు. వైఎస్ జగన్ బీసీలపై అనుభవం ఉంది కాబట్టే బీసీల సమస్యలపై ఒక అధ్యయన కమిటీ ఏర్పాటు చేసి వాటి సమస్యల దిశగా నివేదిక ద్వారా బీసీల మేనిఫెస్టోను తయారు చేస్తారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ జాబితాలోని 140 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలుగుదేశం పార్టీని ఓడించి తీరుతామన్నారు. వైసీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మీసాల రంగన్న, నాయకులు రిలాక్స్ నాగరాజు, గోగుల పుల్లన్న, మహిళా నగర అధ్యక్షురాలు కృష్ణవేణి, విద్యార్థి విభాగం నగర అధ్యక్షులు కేవీ మారుతీప్రకాష్, బిల్లే మంజునాథ్, అనిల్ కుమార్ గౌడ్, బండి గిరి, ఆలమూరు రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు: ఎస్ఐ

కణేకల్లు, జనవరి 06, మనం న్యూస్: గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు తప్పవని కణేకల్లు ఎస్ఐ రామారావు హెచ్చరించారు. శనివారం ఉదయం 6 గంటలకు మండల పరిధిలోని హనుమపురం గ్రామాన్ని సందర్శించి పైనేటి తిమ్మప్ప, తూర్పు రాఘు ఇండ్లను ఎస్ఐ రామారావు తన సిబ్బందితో సోదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. గ్రామాల్లో శాంతియూతంగా ఉండాలని సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవని ఇరు వర్గాలను హెచ్చరించారు. చేడు మార్గాలతో పోకుండా మంచి మార్గంలో పోవాలని గ్రామస్తులకు సూచించారు.

దోచిన వాడే దొర..!

• దోచేయబడ్డ లబ్ధిదారుల పరిస్థితి ఏంటి?

• దీనికి ఎవరు బాధ్యులు • పేదవాడి సొంతింటి కల నిరాశేనా?



నిలిచిపోయిన ఇల్లు

యల్లనూరు, జనవరి 6, మనం న్యూస్: ఆలు లేదు సూలు లేదు .....కోడుకు పేరు సోమలింగం అన్నట్లుంది అబ్ధిదారుల సొంతింటి కల....ఏ ప్రభుత్వం వచ్చిన పేదల సంక్షేమం అంటు....సోంతింటికలను నెరవేరుస్తా మంటు ప్రగాల్బాలు పలకడం మినహా పూర్తి స్థాయిలో వారికి సంబందించిన సొంతింటికల.... కలలాగే మిగిలి పోతోంది. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ళ నిర్మాణంలో జరిగిన అక్రమాలు అబ్ధిదారుల పాలిట శాపంగ మారాయి. గత ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా.... చాలా మంది అబ్ధిదారులకు మంజూరు విషయం తెలియని పరిస్థితి. గతంలో మంజూరయిన ఇంటిని నిర్మించుకుందామన్న...... కొత్త ఇంటిని మంజూరు చేయించుకుందామన్ని గత అక్రమాలు వారిని వెంటాడుతుండటంతో ఏమి చేయలేని పరిస్థితి లబ్ధిదారులది.... వివరాల్లోకి వెలితే మండల వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో మూడు విడతల్లో దాదాపు 5900పైగా ఇండ్లు మంజూ రయ్యాయి. ఇందులో చాలా వరకు ఇండ్లు వివిద దశల్లోనే మిగిలి పోయాయి. దీంతో లబ్ధిదారులు బిల్లులు అందక, వాటికోసం చేసిన అప్పులు తీరక నానాయాతన పడుతున్నారు.

ఏమిటి ఈ శాపం:- గత ప్రభుత్వ హయాంలో ఇళ్ళ మంజూరు విషయం లబ్ధిదారులకు తెలియనప్పటికి వారికి సంబందించిన సొమ్ము, మరికొందరికి చెందిన సిమెంటు వారికి తెలియ కుండానె స్వాహా చేయడం జరిగింది. ప్రస్తుతం వారు ఇళ్ళు నిర్మించుకుందామని అధికారుల వద్దకు వెలితె ఆన్‌లైన్‌లో పరిశీలించి మీ పేరుపై గతంలోనె ఇళ్ళు మంజూరుతో పాటు 10బస్తాల సిమెంటు తీసుకోవడం జరిగిందని చెబుతున్నారు. ఇలా మండలవ్యాప్తంగా దాదాపు 200మంది పైగా అబ్ధిదారుల ఇల్లు పునాదులకు పరిమితమయ్యారు, వీరందరిపై 10బస్తాల సిమెంటును తీసుకున్నట్లు అధికారుల రికార్డుల్లో ఉంది. మరి వారెవ్వరికి ఇళ్ళు మంజూరయ్యిందన్న విషయం తెలియదా?.... ఒక వేల తెలిసి ఉంటె వారు ఎందుకు నిర్మానాలను చేపట్టలేదన్నది ప్రశ్నార్ధకం. దీన్ని బట్టి చూస్తె అక్రమాలు జరిగాయన్నది అర్ధమవతోంది. 150పైగా ఇల్లు బేసిమట్టం నిర్మాణంలో ఆగిపోయాయి. వీరిలో కొందిపై బిల్లులు కూడా డ్రా అయ్యాయని అధికారులు తెలుపుతుండటంతో లబ్ధిదారులు నివ్వర పోవాల్సిన పరిస్థితి నెకొంది. తమ పేరుపై ఎవరు కాజేశారో కూడా తెలియని పరిస్థితి వారిది. ఎవరో చేసిన తప్పు పేదల పాలిట శాపంగా మారింది.

ఎవరు దీనికి బాధ్యులు:- గత ప్రభుత్వ హయాంతో జరిగిన తప్పుకు ఎవరు బాద్యులు?... లబ్ధిదారుల లేక ప్రభుత్వామా...లబ్ధిదారులకు తెలియ కుండానె వారి పేరుపై సిమెంటు, డబ్బులు డ్రా చేయడం మరి వారికి ఎవరు.... ఏ విదంగా న్యాయం చేస్తారు? గత ప్రభుత్వహయాంలో ఒక్క యల్లనూరులోనె దాదాపు 300బస్తాలకు పైగా సిమెంటు లబ్ధిదారులకు తెలియకుండానె స్వాహా అయినట్లు అధికారుల విచారణలో తేలింది. అంటే 30మంది అబ్ధిదారులకు చెందినది అన్నమాట.. అంతే కాక ప్రస్తుత ప్రభుత్వ హయాంలో వీటిపై విచారణ జరిపించగా బారీగానె అక్రమాలు బయటపడినట్లు సమాచారం. చిలమకూరు గ్రామంలో విజిలెన్స్ అధికారులు విచారించగా దాదాపు 30పైగా ఇళ్ళ నిర్మానాలు లేకున్న బిల్లులు స్వాహా అయినట్లు గుర్తించినట్లు సమాచారం. మరి ఇన్ని అక్రమాలు జరిగితె బాదిత అబ్ధిదారుల ఎవరన్నది ప్రశ్నార్ధకం? వారి తప్పుకు ఎవరు బలికావాలి? లబ్ధిదారులకు న్యాయం జరిగే మార్గం లేదా? వారి సొంతింటి కల కలలాగే మిగిలి పోవాల? వీటన్నికి ఎవరు బాధ్యులు. దోచిన వాడు బాగున్నాడు...డోచేయబడ్డ లబ్ధిదారుడు మాత్రం బాదపడుతున్నాడు... మరి వారి పరిస్థితి ఎంటి? వారికి న్యాయం జరిగేదెలా?...

నాయకులు స్పందించాలి:- పేద వాడు తన సొంతింటి కలను నెరవేర్చు కోవాలంటె నాయకులు స్పందించాల్సి అవసరం ఎంతైన ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్ళల్లో బారీ అక్రమాలు చోటు చేకున్నాయని ప్రభుత్వమే చెబుతోంది. అటువంటప్పుడు అదే ప్రభుత్వమే వారి బాదను అర్ధం చేసుకొని మరో రూపంలో వారి సొంతింటి కలను నెరవేరాల్సి బాధ్యత ఎంతైన ఉంది. దీనిపై ఆయా నియోజక వర్గాల నాయకులు దృష్టిసాదిస్తె ఎందరో పేదలకు న్యాయం జరగడంతోపాటు వారి సొంతింటి కలను కూడ నెరవేర్చిన వారవుతారు. ప్రస్తుతం 2014తరువాత నిర్మించిన ఇళ్ళకు ప్రభుత్వం గుర్తించి నిధులను మంజూరు చేస్తోంది. అలాగే అబ్ధిదారులకు తెలియకుండానె సిమెంటు స్వాహా అయ్యి పునాది ధశలో ఉన్న ఇళ్ళకు కూడా ప్రభుత్వం అనుమతులను ఇస్తె పేదవాడి సొంతింటికలను నెరవేర్చిన వారవుతారు.

ఇళ్లు వచ్చిందన్న విషయం తెలియదు

: నిడిగింటి నరసంహులు



తనకు ఇళ్ళు కావాలని అధికారుల వద్దకు వెలితె గతంలో నా బార్య వెంకట లక్షుమ్మ పై ఇళ్ళు మంజూరయ్యిందని, 10బస్తాల సిమెంటుకూడ తీసుకున్నారని అధికారులు తెలిపారని. అసలు ఇల్లు వచ్చిన విషయం తమకు తెలియదని. అటువంటప్పుడు సిమెంటును మేమెలా తీసుకుంటానన్నారు.

బిల్లె మంజూరయ్యింది

: వెంకటరమణ



ప్రస్తుతం ఇంటి మంజూరు కోసం అధికారుల వద్దకు వెల్లగా మా అమ్మ పేరుపై ఆన్‌లైన్‌లో ఇల్లు మంజూరయినట్లు ఉందని, రూ.46వేలు డబ్బులు కూడా డ్రా అయ్యాయని మా పేరుపై ఇల్లు రాదన్నారు. తరువాత ఆన్‌లైన్‌లో చూడగా మారేషన్ కార్డు రమిజాబీ భర్త అబ్దుల్‌మునాఫ్ కు ఆన్‌లైన్‌లో నమోదయ్యిందని 2013లో వీరికి బిల్లులు కూడ మంజూరయ్యాయని ఇప్పుడు మా పరిస్థితి ఏంటని ఆయన వాపోయారు.

పేదరికాన్ని నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం

ఉన్నం మారుతీచౌదరి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉన్నం మారుతీచౌదరి

కళ్యాణదుర్గం,జనవరి 06, మనం న్యూస్: పేదరికాన్ని నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉన్నం మారుతీచౌదరి అన్నారు. శనివారం మండల పరిధిలోని తూర్పుకోడిపల్లి గ్రామంలో సర్పంచ్ చిక్కన్న అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ నరసింహారెడ్డి, ఎంపీడీఓ షాహిన్‌షా, ఐకేపీ ఏసీ రాజ్యలక్ష్మి తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మారుతీచౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియచేశారు. గ్రామీణప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి ఇదివరకే అన్ని సమస్యలను పరిష్కరించేందుకు తమవంతు కృషి చేస్తున్నామన్నారు. ఇంకా ఇతరేత్ర సమస్యలు తెలుసుకునేందుకు జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల వద్దకే అధికారులను పంపే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రూ.15లు చెల్లించి చంద్రన్నబీమా పథకంలో భాగస్వామ్యులు కావాలన్నారు. ప్రమాదవశాత్తూ మృతి చెందితే ఆకుటుంబాలకు రూ.5లక్షల నుండి రూ.2లక్షల వరకు వయసును బట్టి ప్రమాదబీమా అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, మహిళలకు వడ్డీలేని రుణాలు, రూ.1000 పెన్షన్, రేషన్‌కార్డులు, పక్కాగృహాలు, అర్ధాంతరంగా ఆగిపోయిన ఇందిరమ్మ ఇళ్ళను పూర్తీ చేసుకునేందుకు అదనంగా రూ.25వేలు నిధుల మంజూరు, రుణమాఫీ తదితర పథకాలు ప్రజలకు పూర్తీస్థాయిలో అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గం క్షేత్రస్థాయిలో అందిన పథకాల వివరాలు, లబ్ధిచేకూరిన ప్రజల సంఖ్య తెలియచేశారు. ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి పార్టీల మాయమాటలు నమ్మరాదని సూచించారు. ప్రజలకు మేలుచేసే ప్రభుత్వానికే తమ మద్దతు తెలియచేస్తే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. అనంతరం వ్యక్తిగత మరుగుదొడ్లు, పించన్లు, ఇన్‌పుట్‌సబ్సీడీ, రేషన్‌కార్డులకు సంబంధించి 25 ఫిర్యాదులందినట్లు ఎంపీడీఓ తెలిపారు.



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు: తూర్పుకోడిపల్లి గ్రామంలోనిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆపాఠశాల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రైతే దేశానికి వెన్నెముక , రైతన్న బాగుంటేనే దేశం సస్యశ్యామలంగా ఉంటుందనే నినాదంతో చేపట్టిన ఆటపాటలు ప్రజలను ఎంతో ఆనందపరిచాయి. సుమారు గంటపాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను నిరసిస్తూ పలుపాటలను పాడారు. గ్రామీణప్రాంత సంస్కృతిని తలపించేలా విద్యార్థులు చేసిన కార్యక్రమాలు చాలా బాగున్నాయని అధికారులు, ఉన్నం మారుతీ చౌదరి వారిని అభినందిస్తూ పిల్లలకు రూ.2వేలు నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ విజయకుమారి, ప్రదానోపాధ్యాయుడు బాలరాజు, వ్యవసాయ, ఉద్యాన, ఆరోగ్య, రెవెన్యూ , పోలీసు తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

తిమ్మసముద్రంలో..

తిమ్మసముద్రం గ్రామంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని సర్పంచ్ న రసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మార్కెట్‌యార్డు చైర్మన్‌రామాంజినేయులు, తహశీల్దార్ శ్రీనివాసులు, జడ్పీటీసీ కొల్లాపురప్ప, ఎంపీపీ మంజులా కొల్లాపురప్పలు హాజరయ్యారు. గ్రామంలో నెలకొన్న ప్రజాసమస్యలపై సర్పంచ్ అధికారులకు తెలియచేశారు. ఇన్‌పుట్ సబ్సీడీ అందక రైతులు ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే వారే లేరని వాపోయారు. అనేక సార్లు ఏఓ, ఏడీఏల చుట్టు ప్రదిక్షణలు చేస్తూ ఫిర్యాదుల వచ్చినా స్పందించే వారేలేరన్నారు. ఇందుకు స్పందించిన తహశీల్దార్ అర్హత గల రైతులందరికీ వారంరోజుల్లో ఇన్‌పుట్ సబ్సీడీ అందజేస్తామని హామీ ఇచ్చారు. పక్కాగృహాల కోసం 26, పెన్షన్ల కోసం 12, రేషన్‌కార్డుల కోసం 8, భూసమస్యల పరిష్కారం కోసం 4, ఇతం సమస్యల కోసం 7 ఫిర్యాదులందినట్లు తహశీల్దార్ తెలిపారు. వీటిని పరిశీలించి అర్హులకు న్యాయం చేస్తామన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

అభివృద్ధిపై ఆసక్తికర చర్చ

నాలుగేళ్లైనా ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదు: కౌన్సిలర్

రాజకీయ ఉనికి కోసం మాట్లాడొద్దు: చైర్‌పర్సన్



కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కీ రామలక్ష్మిగోవిందప్ప

కళ్యాణదుర్గం, జనవరి 06, మనం న్యూస్: వార్డుల పరిధి లో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కీరామలక్ష్మి గోవిందప్ప, ప్రతిపక్ష కౌన్సిలర్ బాలానరేంద్రబాబుల మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. శనివారం మున్సిపాలీటీ పరిధిలో 15,16వార్డుల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉన్నం మారుతీచౌదరి 15వార్డులో హాజరై ప్రజా సంక్షేమంపై మాట్లాడారు. అనంతరం 16వ వార్డులో జరిగిన కార్యక్రమంలో నాలుగేళ్ళు గడుస్తున్నా ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని కౌన్సిలర్ బాలానరేంద్రబాబు అధికార పక్షంతో వాదనకు దిగారు. ఇందుకు స్పందించిన చైర్‌పర్సన్ మీరు కౌన్సిలర్‌గా ఉండి కూడా ఏఒక్కరోజు వార్డువైపు తలెత్తిచూసిన దాఖలాలు లేవన్నారు. పట్టణంలో ఉన్న 23 వార్డుల్లో తిరుగుతూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. కేంద్రం నుండి మీకు నిధులు వస్తే అందులో స్వార్ధం ప్రదర్శించి మీకు అవసరమైన వీధుల్లో మాత్రమే సీసీ రోడ్లు వేయించుకున్నారని విమర్శించారు. తాము పారదర్శకంగా పరిపాలన సాగిస్తూ అర్హత గల ప్రతి ఒక్కరికి పించన్లు, రేషన్‌కార్డులు, సబ్సీడీ రుణాలు అందజేస్తున్నామన్నారు. అంతేకాక ఇబ్బంది కరంగా ఉన్న వీధులను గుర్తించి డ్రైనేజీ, సీసీరోడ్లు నిర్మించి ప్రజల ఇబ్బందులను తీర్చడం జరిగిందన్నారు. రాజకీయ ఉనికి కోసం మాట్లాడటం సరికాదని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సవిల్ సప్లైస్ డీటీ విజయలక్ష్మి, మున్సిపల్ డీఈ వెంకటసుబ్బయ్య, మాజీ చైర్మన్ వైపీరమేష్, దొడగట్టనారాయణ, శ్రీనివాసరెడ్డి,కో-ఆప్షన్ సభ్యులు మురళి, జయంవిశ్వనాథ్, రాజశేఖర్, మునీర్, ఇస్మాయిల్, నూర్‌మహ్మద్ తదితరులు పాల్గొన్నారు. అనతరం చైర్‌పర్సన్ దంపతులు ముఖ్య అతిథిగా హాజరైన ఉన్నం మారుతీచౌదరిని దుశ్శాల్వలతో సత్కరించారు.

పేదలకు పక్కా గృహాలు అందలేదు:

పేదలకు పక్కాగృహాలు అందలేదని వైఎస్‌ఆర్‌సీపీ కార్యకర్త బిక్కీహరికృష్ణ అధికారులకు తెలియచేశారు. 15వ వార్డులో నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి హాజరై ప్రజాప్రతినిధులు, అధికారులతో మాట్లాడారు. కాసేపు అందరితో సఖ్యతగా మాట్లాడుతూ ప్రజలకు మేలు జరగడటం లేదని ప్రశ్నించారు. కార్యక్రమానికి హాజరై సహకరించిన కార్యకర్తలకు స్థానిక ప్రజాప్రతినిధులు హరికి పూలమాలలతో సత్కరించే ప్రయత్నం చేశారు. ఇందుకు తిరస్కరణ తెలుపుతూ సభా వేదిక క్రింద పడుకున్నారు. ఆయన చేసిన కాసేపు చేసిన సన్నివేశంతో అందరూ నవ్వుకున్నారు.

మనం క్యాలెండర్ ఆవిష్కరణ

రాయదుర్గం, జనవరి 06, మనం న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి చేతుల మీదుగా మనం క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కాపు మాట్లాడుతూ.. మనం దినపత్రికకు ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తోందన్నారు. మరింతగా ప్రజలకు చేరువై ప్రజలు ఇబ్బందులను, సమస్యలను అధికారుల దృష్టికి చేర్చేది పత్రికలు మాత్రమే నన్నారు. మనం దినపత్రికకు తన సహాయ సహాకారాలు ఎల్లప్పుడు అందజేస్తానని కాపు రామ చంద్రారెడ్డి తెలియజే శారు. ఈ కార్యక్రమంలో మనం బ్యూరో ఇన్‌ఛార్జ్ వెంకటేశులు, ఏడీటీవీ ఇన్‌ఛార్జ్ మస్తాన్, రాయదుర్గం నియోజకవర్గం పాత్రికేయ మిత్రు లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



మనం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాపు

చంద్రన్న బీమా పథకం దేశానికే ఆదర్శం

ప్రభుత్వపథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఆచరణకు సాధ్యం కాని జగన్ హామీలు

జన్మభూమి-మాఊరులో ఎమ్మెల్యే పార్ధసారథి

సోమందేపల్లి, జనవరి 6 మనం న్యూస్: ప్రతి ఒక్క నిరుపేదకు బీమా పథకం వర్తింప జేయాలనే ఉద్దేశ్యంతో చంద్రన్న బీమా పథకాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టాడని ఎమ్మెల్యే బి.కె.పార్ధసారథి పేర్కొన్నారు. సోమందేపల్లి మండలంలోని జూలకుంట, ఈదులబళాపురం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బి.కె.పార్ధసారథి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని ప్రజలకు సరిగాఅందుతున్నాయోలేదో తెలుసుకోడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పథకాలు అందిని అర్హులు అర్జీలు ఇవ్వాలన్నారు.ప్రభుత్వం ఏర్పాడినప్పటినుంచి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కంటే ఇవ్వని హామీలు సైతం అమలు చేశామన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ దేశంలో ఏరాష్ట్రంలో అమలు చేయాని విధంగా రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణాలను మాఫీ చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. అర్హులై ఉండి రేషన్‌కార్డులు, ఫించన్లు తీసుకోనివారిని గుర్తించి వారి అందజేస్తామన్నారు. వింతతువులకు తక్షణం ఫించను అందే విధంగా నూతనంగా ఆదేశాలు జారీ చేశారన్నారు. రూ.15 చెల్లించి చంద్రబీమాపథకంలో సభ్యులుగా చేరాలన్నారు.దీని ద్వారా ప్రమాదంలో మరిణిస్తే రూ.5లక్షలు, సాదారణమరణంకు రూ.2లక్షల బీమా వస్తుందన్నారు. మరణించిన సందర్భంలో తక్షణసహాయం కింద రూ.5వేలు అందజేస్తారని ఆయన వివరించారు. మండలంలోని అన్ని చెరువులకు మూడునెలల్లో నీరు అందిస్తామన్నారు. జూలకుంట చెరువుకు కూడా పార్టీలకు అతీతంగా రైతులు ఐక్యమత్యంతో సప్టయ్‌చానల్ ను తీయడానికి అందరూ అంగీకారం తెలిపితే పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. జనగ్ అమలకు సాద్యం కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. అధికారం కోసం లేనిపోనీ హామీలు గుప్పిస్తున్నాడని ఆయన విమర్శించారు. గ్రామా అభివృద్ధి కోసం రూ.30లక్షల నిధులతో సిసిరోడ్లు నిర్మాణం చేపట్టుతున్నామన్నారు. మల్బరీ పంటను రైతులు సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. బయోమెట్రిక్ ద్వారా అన్ని సంక్షేమపథకాలు అమలు చేస్తున్నామని, దీంతో అవినీతి జరగకుండా చేశామన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతికానుకలు, రేషన్‌కార్డులు అందజేశారు. అదే విధంగా ఐసిడిఎస్ అధ్వర్యంలో చేపట్టిన సామూహిక శ్రీమంతల కార్యక్రమంలో పాల్గొని గర్భిణులకు ఆశ్వీరదించారు.

విద్యార్థులకు సడ్డీమెటిరీయల్ అందజేసిన ఎమ్మెల్యే: జూలకుంట జెడ్పీహైస్కూల్‌లో పదోతరగతి చదువుతున్న ఎస్.ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో స్టడీమెటీరియల్ ఎమ్మెల్యే బి.కె. అందజేశారు. విద్యార్థులు పదోతరగతిలో మంచిమార్కులతో ఉత్తీర్ణత సాధించాలని వారికి సూచించారు.

ఈకార్యక్రమంలో జెడ్పిటీసీ వెంకటరమణ, ఎంపిపి వరలక్ష్మి వెంకటేశులు, సర్పంచులు రవీంద్రరెడ్డి, రామకృష్ణ, సిద్దలింగప్ప, భానుకీర్తి, సంజీవరెడ్డి,కిష్టప్ప, ప్రభాకర్, రామాంజినేయులు, మాజీ సర్పంచ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

జాబ్ పాయింట్

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

సిండికేట్ బ్యాంక్.. దేశవ్యాప్తంగా ఉన్న తన బ్రాంచ్‌ల్లో 500 ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఎంపికైనవారికి బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ విభాగంలో ఏడాది పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులో శిక్షణ ఇచ్చి జూనియర్ మేనేజ్‌మెంట్ గ్రేడ్/స్కేల్-1 హోదాల్లో పీవోగా నియామకం కల్పిస్తారు.

- **పోస్టు - ఖాళీలు:** పీవో - 500 (అన్‌రిజర్వ్‌డ్ - 252, ఓబీసీ - 135, ఎస్సీ - 75, ఎస్టీ - 38)
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులు/తత్సమాన గ్రేడ్‌తో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు 55 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది.
- **వయసు:** 2017 అక్టోబర్ 1 నాటికి 20 -28 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చ ఆధారంగా ఎంపిక ఉంటుంది.
- **పరీక్ష విధానం:** ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్ష రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి ఆబ్జెక్టివ్ టెస్ట్, మరొకటి డిస్క్రిప్టివ్ టెస్ట్. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో భాగంగా రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, జనరల్ అవేర్‌నెస్ అనే నాలుగు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్ నుంచి 50 ప్రశ్నల చొప్పున మొత్తం 200 మార్కులకు 200 ప్రశ్నలు ఇస్తారు. తప్పుగా గుర్తించిన ప్రశ్నలకు నెగెటివ్ మార్కులు కూడా ఉంటాయి. రెండు గంటల వ్యవధిలో పరీక్ష రాయాలి. డిస్క్రిప్టివ్ టెస్ట్‌లో భాగంగా ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి రెండు ప్రశ్నలు 50 మార్కులకు ఇస్తారు. దీన్ని అర్హత పరీక్షగా మాత్రమే పరిగణిస్తారు. దీనికి కేటాయించిన సమయం 30 నిమిషాలు. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో నిర్దేశిత మార్కులతో ఉత్తీర్ణులైనవారిని మౌఖిక పరీక్ష, బృంద చర్చకు ఎంపిక చేస్తారు. ఆబ్జెక్టివ్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చల్లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
- **రెండు తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** చీరాల, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కాకినాడ, రాజమండ్రి, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
- **దరఖాస్తు రుసుం:** ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు రూ.100, మిగిలిన అభ్యర్థులకు రూ.600
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** www.syndicatebank.in



టీఎస్ ట్రాన్స్‌కోలో 1604 పోస్టులు

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ (టీఎస్ ట్రాన్స్‌కో) 1604 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టులు - ఖాళీలు:** జూనియర్ లైన్‌మ్యాన్ (జేఎల్‌ఎం) - 1100, సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) -174, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) - 330 (ఎలక్ట్రికల్-250, సివిల్ - 49, టెలికాం - 31)
- **వేతన శ్రేణి:** జేఎల్‌ఎం - రూ.15,585-రూ.25,200; సబ్ ఇంజనీర్/ఎలక్ట్రికల్ - రూ.20,535-రూ.41,155; ఏఈ-రూ.41,155-రూ.63,600.
- **అర్హతలు:** జేఎల్‌ఎం: పదో తరగతి/తత్సమానంతోపాటు ఎలక్ట్రికల్/వైర్‌మ్యాన్ ట్రేడ్‌లో ఐటీఐ లేదా ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో రెండేళ్ల ఇంటర్మీడియెట్ ఒకేషనల్ కోర్స్ ఉత్తీర్ణత.
- **సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్):** ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ/డిప్లొమా/తత్సమానం
- **ఏఈ:** సంబంధిత విభాగాలను బట్టి ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/సివిల్/టెలికమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ/ఏఎంఐఈ ఎగ్జామినేషన్‌లో సెక్షన్ 'ఎ', సెక్షన్ 'బి' ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయసు:** జేఎల్ఎంకు 18-35 ఏళ్లలోపు; సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), ఏఈ పోస్టులకు 18-44 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేరకు గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** రాత పరీక్ష ఆధారంగా ఉంటుంది. జేఎల్‌ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులకు 80 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నపత్రంలో రెండు సెక్షన్లు ఎ, బి ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో 65 ప్రశ్నలు ఇస్తారు, ఇందులో జేఎల్ఎంకు ఐటీఐ, సబ్ ఇంజనీర్‌కు డిప్లొమా ట్రేడ్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. సెక్షన్ -బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ రెండు పోస్టులకూ ఉమ్మడిగా ఉంటుంది. ఇందులో 15 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- ఏఈ పోస్టులకు రాతపరీక్ష 100 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలతో నిర్వహిస్తారు. ఇందులోనూ రెండు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో సంబంధిత విభాగం నుంచి 80 ప్రశ్నలు, సెక్షన్-బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ నుంచి 20 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- **గమనిక:** జేఎల్‌ఎం పోస్టుల అభ్యర్థులకు పోల్/టవర్ క్లైంబింగ్ నిర్వహిస్తారు. ఇందులో ఉత్తీర్ణులైతేనే ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు రుసుం:** రూ.220 (అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ.100 + ఎగ్జామినేషన్ ఫీజు - రూ.120); ఎస్సీ/ఎస్టీ/బీసీ/దివ్యాంగులకు ఎగ్జామినేషన్ ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **జేఎల్‌ఎం పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** జనవరి 20, 2018
- **సబ్ ఇంజనీర్ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** ఫిబ్రవరి 5, 2018
- **ఏఈ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** tstransco.cgg.gov.in

ఎయిమ్స్‌లో సీనియర్ రీసెర్చ్ ఫెలో

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్).. సీనియర్ రీసెర్చ్ ఫెలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్)
- **వ్యవధి:** నవంబర్ 2020 వరకు
- **వేతనం:** నెలకు 28,000తోపాటు 24 శాతం హెచ్ఆర్ఏ
- **అర్హత:** ఎంఎస్సీ (లైఫ్ సైన్సెస్), నెట్/గేట్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల పరిశోధన అనుభవం. మాలిక్యులర్ బయాలజీ, మైక్రోఆర్ఎన్ఏ ప్రొఫైలింగ్ తదితర అంశాల్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** www.aiims.edu

సీఐఎస్ఎఫ్‌లో 118 పోస్టులు

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) .. స్పోర్ట్స్ కోటాలో 118 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

పోస్టులు - ఖాళీలు - అర్హతలు

1. **అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎగ్జిక్యూటివ్):** 31 పోస్టులు
- **అర్హత:** బ్యాచిలర్ డిగ్రీ
- **వయోపరిమితి:** 20-25 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 170 సెం.మీ, ఛాతీ - 80-85, మహిళలు 157 సెం.మీ ఎత్తు ఉండాలి.

2. **హెడ్ కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ):** 87 పోస్టులు
- **అర్హత:** 10+2 ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయోపరిమితి:** 23 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 167 సెం.మీ, ఛాతీ - 81-86, మహిళలు 153 సెం.మీ ఎత్తు ఉండాలి.
- **వైద్య ప్రమాణాలు:** రెండు పోస్టులకు అభ్యర్థులు ఎలాంటి దృష్టి దోషం లేకుండా ఉండాలి.

విభాగాలు - ఖాళీలు

1. అథ్లెటిక్స్ (మెన్): 10 పోస్టులు
2. అథ్లెటిక్స్ (ఉమెన్): 10 పోస్టులు
3. బాక్సింగ్ (మెన్): 4 పోస్టులు
4. బాక్సింగ్ (ఉమెన్): 5 పోస్టులు
5. బాస్కెట్‌బాల్ (మెన్): 10 పోస్టులు
6. ఫుట్‌బాల్ (మెన్): 10 పోస్టులు
7. జిమ్నాస్టిక్స్ (మెన్): 3 పోస్టులు
8. హాకీ (మెన్): 6 పోస్టులు
9. జూడో (మెన్): 5 పోస్టులు
10. జూడో (ఉమెన్): 5 పోస్టులు
11. షూటింగ్ (మెన్): 10 పోస్టులు
12. షూటింగ్ (ఉమెన్): 6 పోస్టులు
13. స్విమ్మింగ్ (మెన్): 8 పోస్టులు
14. వాలీబాల్ (మెన్): 10 పోస్టులు
15. రెజ్లింగ్ (మెన్): 6 పోస్టులు
16. వెయిట్ లిఫ్టింగ్ (మెన్): 5 పోస్టులు
17. వెయిట్‌లిఫ్టింగ్ (ఉమెన్): 5 పోస్టులు

- **ఎంపిక:** సంబంధిత క్రీడా ఈవెంట్‌లో ట్రైల్ టెస్ట్, ప్రొఫిషియెన్సీ టెస్ట్, ఫైనల్ సెలెక్షన్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు రుసుం:** రూ.100. ఎస్సీ, ఎస్టీలకు, ఎక్స్‌సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తి చేసిన దరఖాస్తులను, సర్టిఫికెట్లను నోటిఫికేషన్‌లో సూచించిన చిరునామాలకు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 25, 2018
- **వెబ్‌సైట్:** http://www.davp.nic.in/

యూపీఎస్సీలో వివిధ పోస్టులు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ).. కాంట్రాక్ట్, తాత్కాలిక పద్ధతిలో అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్, అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు - ఖాళీలు:

1. **అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్:** 4 పోస్టులు
2. **అసిస్టెంట్ డైరెక్టర్:** 3 పోస్టులు
3. **డిప్యూటీ డైరెక్టర్:** 1 పోస్టు
4. **అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్):** 1 పోస్టు

- **వయోపరిమితి:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు 40 ఏళ్లు, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు 35 ఏళ్లు, డిప్యూటీ డైరెక్టర్‌కు 43 ఏళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు 55 ఏళ్లు మించరాదు.
- **అర్హతలు:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి లా డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి లేదా తత్సమానం. అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు డిగ్రీలో హిందీ ఒక సబ్జెక్టుగా లేదా హిందీ మీడియంలో చదివుండాలి. హిందీ స్టెనోగ్రఫీలో ఏడాది డిప్లొమా చేసి ఉండాలి. డిప్యూటీ డైరెక్టర్ పోస్టుకు బీటెక్ లేదా బీఈ ఉత్తీర్ణత లేదా తత్సమానం. అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుకు బీఈ/బీటెక్‌తోపాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా
- దరఖాస్తు రుసుం: రూ.25 ఎస్‌బీఐ బ్రాంచ్‌లో క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్/ఆన్‌లైన్ విధానం/నగదు చెల్లించాలి. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు/మహిళలకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 11, 2018
- **వెబ్‌సైట్:** www.upsc.gov.in

ఎన్ఐటీ - పాట్నాలో టీచింగ్ పోస్టులు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - పాట్నా.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.


- అసిస్టెంట్ ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్/ప్రొఫెసర్
- **మొత్తం ఖాళీలు:** 122
- **ఖాళీలున్న విభాగాలు:** సివిల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్/ఆర్కిటెక్చర్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.

వేతన శ్రేణి:

- **అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్):** రూ.15,600- రూ.39,100, గ్రేడ్ పే- 6000
- **అసిస్టెంట్ ప్రొఫెసర్:** రూ.15,600-రూ.39,100, గ్రేడ్ పే- 8000
- **అసోసియేట్ ప్రొఫెసర్:** రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-9500
- ప్రొఫెసర్: రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-10500
- ప్రొఫెసర్ (హెచ్ఏజీ): రూ.67,000 - రూ.79,000
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాల జత చేసి ద డైరెక్టర్, ఎన్ఐటీ పాట్నా, అశోక్ రాజపాత్, పాట్నా-800005కు స్పీడ్/రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి.
- **దరఖాస్తు రుసుం:** రూ.600, ఎస్సీ, ఎస్టీలకు రూ.300
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 22, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేదీ:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.nitp.ac.in

నిమ్‌హాన్స్‌లో డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్.. డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.



- **డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు:** 4
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత.
- **వయోపరిమితి:** 40 ఏళ్లు మించరాదు.
- **వేతన శ్రేణి:** నెలకు 60,000
- **ఫీజు:** ఎస్సీ, ఎస్టీలకు రూ.250, ఇతరులకు 500
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తిచేసిన దరఖాస్తును, సర్టిఫికెట్లను 'ది రిజిస్ట్రార్, ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్, పీబీనెంబర్ 2900, హోసూర్ రోడ్, బెంగళూరు-560029, ఇండియా' కు పంపాలి. ■ **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 20, 2018
- **వెబ్‌సైట్:** www.nimhans.ac.in

ఎస్‌బీఐలో 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు


స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- డిప్యూటీ మేనేజర్/మేనేజర్ (ఇంటర్నల్ ఆడిట్)
- **అర్హత:** సీఏ/సిఐఎస్ఏ ఉత్తీర్ణత. ఏదైనా బ్యాంకులో కనీసం రెండేళ్ల పని అనుభవంతోపాటు కంప్యూటర్ నైపుణ్యాలు ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక:** రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **రాత పరీక్ష తేదీ:** ఫిబ్రవరి 25, 2018
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** 600
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 28, 2017
- **వెబ్‌సైట్:** www.sbi.co.in

ఈసీజీసీలో 32 పీవో పోస్టులు

ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీజీసీ) ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో)**
- **మొత్తం పోస్టులు:** 32
- **విభాగాల వారీ ఖాళీలు:** అకౌంట్స్-5, లీగల్-5, కంపెనీ సెక్రటరీ 1, యాక్చుయరీ-2, ఐటీ-2, ఎకనామిక్స్-2, కామర్స్-3, జనరలిస్ట్- 12.
- **అర్హత:** బీఈ/బీటెక్/ఎంసీఏ/ఎంఏ/సీఏ/ఐసీడబ్ల్యుఏ/ఏసీఎస్/ఎల్ఎల్‌బీ/ఎల్ఎల్ఎం ఉత్తీర్ణత.
- **వయసు:** 30 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు సడలింపు ఉంటుంది.
- **వేతన శ్రేణి:** రూ.32,795 - రూ.55335
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.600
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 15, 2018
- **ఆన్‌లైన్ పరీక్ష:** ఫిబ్రవరి 2018
- **వెబ్‌సైట్:** www.ecgc.in



ఎన్ఐటీ సూరత్‌లో టీచింగ్ పోస్టులు

సర్దార్ వల్లభాయ్‌పటేల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - సూరత్.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టులు:** 19
- **విభాగాలు:** మెకానికల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/కెమికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్/అప్లైడ్ ఫిజిక్స్/అప్లైడ్ మ్యాథమెటిక్స్ అండ్ హ్యుమానిటీస్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని పూర్తిచేసి దానికి ఇతర సర్టిఫికెట్ల నకళ్లను జత చేసి 'ద రిజిస్ట్రార్, సర్దార్ వల్లభాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సూరత్-395007, గుజరాత్'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** http://www.svnit.ac.in/

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో 125 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- మొత్తం పోస్టుల సంఖ్య: 125
- **అర్హత:** పీజీ, పీహెచ్‌డీతోపాటు నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ప్రింటవుట్ తీసుకుని ఇతర ధ్రువపత్రాలు జత చేసి 'రిజిస్ట్రార్, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి-517502' కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఫిబ్రవరి 2, 2018
- **వెబ్‌సైట్:** https://www.svuniversity.edu.in/

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్.. గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

గెస్ట్ ఫ్యాకల్టీ - 07


- **అర్హత:** ఎంబీఏ/పీహెచ్‌డీతోపాటు సంబంధిత రంగంలో పదేళ్ల అనుభవం ఉండాలి. ■ **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** పూర్తి వివరాలతో కూడిన సీవీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, డాక్టర్ సీఆర్ రావు రోడ్, సెంట్రల్ యూనివర్సిటీ పోస్ట్, హైదరాబాద్-500046'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 15, 2018
- **వెబ్‌సైట్:** https://www.uohyd.ac.in/

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్

అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- **విభాగాలు:**
ఆంధ్ర భారతి (తెలుగు) - 3, కామర్స్ -2, ఎకనామిక్స్ -7, ఇంగ్లిష్ -కంపేరిటివ్ లిటరేచర్-4, హిస్టరీ-2, లా-2, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్-2, మేనేజ్‌మెంట్-1, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ -7, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ వర్క్ -5, సోషియాలజీ - 4, బయోకెమిస్ట్రీ - 2, బోటనీ- 3, కెమిస్ట్రీ-2, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 1, జాగ్రఫీ - 3, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ యూఎస్ఐసీ - 5, మ్యాథమెటిక్స్ - 6, మైక్రోబయాలజీ -4, ఫార్మసీ - 1, ఫిజిక్స్-1, పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 5, స్టాటిస్టిక్స్-3, జువాలజీ-3, సివిల్ ఇంజనీరింగ్ -1, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-1, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ -1, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్-1, మెకానికల్ ఇంజనీరింగ్-1
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో పీజీతోపాటు పీహెచ్‌డీ నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణత.
- **ఎంపిక:** ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు, హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'ద రిజిస్ట్రార్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం-515003'కు పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 26, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేదీ:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.skuniversity.ac.in



పరిసరాల పరిశుభ్రతను చిన్నారులకు బోధించండి

మడకశిర, జనవరి 06, మనంన్యూస్ : స్థానిక ఎస్వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిభాగం సి. రంగాపురంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం నాల్గవరోజుకు చేరుకోగా శిబిరాన్ని సందర్శించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుబ్బయ్య వాలంటీర్లు చేస్తున్న పనులను పరిశీలించారు. ఇంటింటా సామాజిక ఆర్థిక సర్వే, ఓడీఎఫ్ ఆరోగ్య సూత్రాలపై ప్రజలకు వాలంటీర్లు కల్పిస్తున్న చైతన్య కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు, గ్రామస్తులు వాలంటీర్లకు సహకార మివ్వడమేగాక స్కూల్ ఆవరణలో జరుగుచున్న శ్రమదానంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. వాలంటీర్లకు అల్పాహారాన్ని ఏర్పాటు చేసి సర్వేకి తోడ్పడిన నాయకులకు, అధ్యాపకులకు, పీఓలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రాథమిక దశ నుంచే మంచి క్రమశిక్షణను, పరిసరాల పరిశుభ్రతను చిన్నారి విద్యార్థులకు అలవరస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రాజగోపాల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు రంగనాయులు, క్రిష్టప్ప, జెఆర్సీ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ గంగాధర్, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాబావారి ఆలయంలో

వసతి గృహాలను ప్రారంభించిన రమణి, ఎమ్మెల్సీ

మడకశిర, జనవరి 06, మనంన్యూస్ : మడకశిర శ్రీషిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో నిత్య అన్నదాన, వసతి గృహ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి చెన్నైకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రమణి, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. కెవి రమణని అమరాపురం బస్టాండ్ నుండి ఆలయ కమిటీ పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతించారు. ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పూలమాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం అన్నదాన, వసతి గృహాలను రమణి, తిప్పేస్వామి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైయ్యారు. ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నప్రసాదమును వితరణ చేశారు.

మట్కా బీటర్లు అరెస్ట్

రాయదుర్గం, జనవరి 06, మనంన్యూస్ : పట్టణంలోని శ్రీ శనీశ్వేరి దేవాలయంలో సమీపంలో శుక్రవారం మట్కా ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. వారి వద్ద నుండి రూ. 1,100లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు.

శాంతి భద్రలతపై డీఎస్పీ ఆరా

యాడికి 6, మనం న్యూస్ : మండల కేంద్రలో జాతర సందర్భంగా శాంతి భద్రతలపై తాడిపత్రి డీఎస్పీ మహబూబ్బాష ఆరా తీశారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలో పెద్దమ్మ అమ్మవారి గుడి వద్దకు చేరుకొని ఎన్ని రోజుల పాటు పూజా కార్యక్రమాలు ఉంటాయని, రౌడీ షీటర్లపైగట్టి నిఘా ఉంచాలని ఎస్ఐ కత్తి శ్రీనివాసులకు సూచించారు. యాడికిలో ఎమి జరిగినా తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఎలాంటి సమస్యలు రాకుండా మొదులు కోవాలని స్థానిక నాయకులకు తెలిపారు. తెదేపా నాయకులు బాలా రమేష్బాబు, బాలాజీ చంద్రశేఖర్ చౌదరితో పాటు తదితరులు ఉన్నారు.

తోపుడు బండ్లు రెండు పాటు పెట్టొద్దు

యాడికి 6, మనం న్యూస్ : మండల కేంద్రలో 9,10 తేదీల్లో ఎలాంటి తోపుడు బండ్లు నిర్వహించరాదని, నిర్వాహకులకు శనివారం రాత్రి ఎస్ఐ కత్తి శ్రీనివాసులు సూచించారు. వివిధ చిరు వ్యాపారులను పిలిపించి జాతర సందర్భంగా గ్రామానికి లక్షలాది మంది వచ్చే అవకాశం ఉందని అందువల్ల ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగానే వీటిని నిర్వహిస్తున్నట్లు వ్యాపారులకు ఎస్ఐతెలిపారు.

జాతరకు గ్రామ పంచాయతీ ప్రజలు సహకరించండి



యాడికి 6, మనం న్యూస్ : మండల కేంద్రంలో ఈనెల 9, 10వ తేదీల్లో జరిగే పెద్దమ్మ జాతరకు యాడికి పంచాయతీలో ఉన్న గ్రామాల ప్రజలు సహకరించాలని ఈ జాతరకు హాజరు కావాలని పెద్దలు కోరారు.ముఖ్యమంగా దేవర జరిగే సమయంలో ఎవరూ పాలి తీసుకపోకుడదని, ఆయా గ్రామ ప్రజలకు పెద్దలకు తెలియజేశారు. తరువాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బాలా రమేష్బాబు, బాలాజీ చంద్రశేఖర్ చౌదరి, మద్దాల సుబ్రమాణ్యం, జానపాటి రాజు, రాజశేఖర్నాయుడు, నాగేశ్వరరావు, ముద్ద రంగారెడితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హొళగుంద,జనవరి 6(మనంన్యూస్): అక్షరాలతో అనంతాన్ని,ఓనామాలతో ఔన్నత్యాన్ని నేర్పిన గురువుల నీడలోజ్ఞాపకాలతో నెమరేసుకోనున్న పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు హొన్నూర్ క్యాంప్ మిక్కిలినేని ప్రసాద్,దత్తాత్రేయ,దాదవలి శనివారంతెలిపారు.గుర్తుకొస్తున్నాయి..మన ఊరు..మన పాఠశాల..మన తరగతి..మన బల్ల.. అంటు పూర్వ విద్యర్థులు పాఠశాల ఓ సారీ చూసి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఆ పూర్వ విద్యార్థులే కలిసి ఉన్నత పాఠశాలలో వేదికగా మార్చుకున్నారు.28 ఏళ్ల తరవాత విద్యార్థులు కలిసి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

మందకృష్ణను వెంటనే విడుదల చేయాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు జగ్గల ప్రకాష్

రాస్తారోకో.. నేతల అరెస్టు.. విడుదల





బుక్కరాయసముద్రం, జనవరి 6 మనం న్యూస్: ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్న మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు జగ్గల ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బుక్కరాయసముద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా రహదారిపై రాస్తారోకో చేశారు. దాదాపు అరగంట పాటు చేసిన రాస్తారోకో వల్ల ట్రాఫిక్ స్థంభించిపోయింది. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీసుస్టేషన్కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా జగ్గల ప్రకాష్ మాట్లాడుతూ.. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వర్గీకరణకు కృషి చేస్తానని ఏపీ, తెలంగాణా ప్రభుత్వాలు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. ఉపవాస దీక్ష చేయడాన్ని జీర్ణించుకోలేని తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీసులను ఉసిగొల్పి అరెస్టు చేయడం బాధాకరమన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, ఎస్సీ వర్గీకరణ చేసి పెద్ద మాదిగ అవుతానని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బండారు పోతులయ్య, సూరి, పెద్దన్న, హనుమంతు, రామకృష్ణ, సాకే హనుమంతు, రాజు, సాకే చౌడప్ప, మధు, రాజశేఖర్, బీకేఎస్ మండల అధ్యక్షులు నాగలింగ, బుక్కచెర్ల ఓబుళపతి, నార్పల హనుమంతు, పెద్ద గంగన్న, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీ అధికారిపై గ్రామస్థుల అసహనం



ప్యాలకుర్తిలో చికిత్సలు నిర్వహిస్తున్న వైద్యాధికారిణి ప్రతిభ

దేవనకొండ, జనవరి 06, మనం న్యూస్ : ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాలోకి ప్రతి శాఖకు చెందిన అధికారులు వెళ్ళి పరిష్కరించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో బాగంగా శనివారం మండల ఫరిదిలోని తెర్నేకల్ గ్రామంలో స్థానిక సర్పంచ్ రాజన్న ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి పార్వతమ్మ పాల్గొనడం జరిగింది.అయితే గ్రామానికి చెందిన కొందరు తమ సమస్యలను తెలుపుదామని జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన లబ్దిదారులను తరువాత రావాలంటూ సూచించడంతో గ్రస్తులు అసహనానికి గురయ్యారు.అంతే కాకుండా తమ సమస్యలు వినకుండా కార్యక్రమం మొదలు పెట్టినప్పటి నుండి కేవలం ఆమె మాటలతోనే సమయాన్ని వృధా చేస్తుందని ఇలాంటి సమయంలో కూడ మా సమస్యలు చెప్పుకోవాలా వద్దా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ డిపిఒతో వాగ్వివాదానికి దిగారు.ఇందుకు ఆమె సమాధానమిస్తూ నేను ప్రభుత్వ పథకాల గురించి చెబుతున్నానని మీకు పనికి వచ్చే పథకాలు న్నాయని సమాదానమిచ్చారు.అనంతరం స్థానిక యంపియుపి పాఠశాల నందు విద్యార్థులకు తరగతులు జరుగుతుండగానే మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందుకు జిల్లా పంచాయతీ అధికారితో పాటు ఆయా శాఖ మండల అధికారులు కూడ ఏ మాత్రం సంకోచికుండా విద్యార్థుల ముందే ఆరగించడం గమనార్హం.

గర్భవతులు పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలి:డాక్టర్ ప్రతిభ

జన్మభూమి కార్యక్రమంలో బాగంగా శనివారం మండల ఫరిదిలోని ప్యాలకుర్తి గ్రామంలో స్థానిక సర్పంచ్ సుధారాణి ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో వైద్యాధికారిణి ప్రతిభ ఆధ్వర్యంలో ఆరోగ్యవైద్య శిబిరం నిర్వహించారు.వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు చికిత్స నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మూడు నెలల నుండి పాలు గుడ్డుతో పాటు మంచి పౌష్టికాహారం తీసుకోవాల న్నారు.అప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటారన్నారు.ప్రతి నె గ్రామంలోని ఎయన్యమ్లను కలిసి తమ ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సంక్షేమం కోసమే జన్మభూమి





పగిడాల, డిసెంబర్ 06, మనం న్యూస్ : పగిడాల మండల పరిధిలోని కొత్తముచ్చుమర్రి గ్రామంలో శనివారం ఉదయం పది గంటలకు నోడల్ ఆఫీసర్ వీరారెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమని నిర్వహించారు. ఈజన్మభూమి కార్యక్రమనికి మండల తహశీల్దార్ కుమారస్వామి.ఎంపీడీఓ విజయలక్మి, గవర్నమెంట్ డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి,హోమియోపతి డాక్టర్ గౌసియాభాను, ఉపాధిహామీ ఏపీఓ జయంతి, వెలుగు ఏపియం ఆయ్యమ్మ,,ఐసీడీఎస్ సూపర్ వైజర్ వరలక్మి, వెలుగు సీసీ మూజుబురు రహిమాన్,మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరెడ్డి, మండల విద్యాధికారి సుభాన్,సర్పంచ్ దాసు,పంచాయతీ రాజ్ ఇంజనీర్ వేంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీర్ జ్యోతిబాయ్, ఈవోఆర్డీ చంద్రశేఖర్, మండల రెవిన్యూ ఐన్స్పెక్టర్ కళావతి,పంచాయతీ సెక్రెటరీ సుధాకర్,పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మొదట నోడల్ ఆఫీసర్ వీరారెడ్డి మాట్లాడుతు మొదట కొత్తముచ్చుమర్రి గ్రామప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో అన్ని కుటుంబాలు మరుగుదొడ్లు నిర్మించుకొని పూర్తి మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చినందుకు సంతోషని వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామని పరిశుభ్రంగా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.వ్యవసాయ రంగానికి నూతన శోభతేవాలని,రైతుల ఆలోచన విధానం మారాలని తెలిపారు. వ్యవసాయపై గ్రామాలలో డ్భశాతం ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారని కానుక వ్యవసాయ కూలీలకు అన్నిరకాలైన పనులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు రైతుల సంక్షేమం కోసం సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ చేశామని చెప్పారు.యాభైశాతం సబ్సిడీపై పవర్ స్ప్రే లు పంపిణీ చేశామని తెలిపారు. అలాగే పంటలకు తెగుళ్లు సోకినప్పుడు సమర్ధవంతంగా ఎదుర్కొనమని తెలిపారు. వ్యవసాయపై అందరి లాభం కలిగే విదంగా రసానిక ఎరువుల వాడకాన్ని నియంత్రిచి తగినంత మోతాదులో ఎరువులను వాడేవిదంగా రైతులకు అవగాహనా కల్పించామని తెలిపారు. రైతులు వాణిజ్య పంటలకంటే ఆహార పంటలైన వరి, జొన్నలు, రాగులు,కొఱ్ఱు, సజ్జలు, వీటిపై ద్రుష్టి పెట్టాలని చూచించారు. పశువైద్యాధికారి మాట్లాడుతు పశుగ్రాసా కొరతను నివారించేందుకు గ్రామ గ్రామన పశుగ్రాస కేంద్రాలు ఏర్పాట్కొ ప్రభుత్వం ముప్పైవేల రూపాయలు ఇస్తుందని తెలిపారు.తహశీల్దార్ కుమారస్వామి మాట్లాడుతూ కొత్త ముచ్చుమర్రి గ్రామానికి నూటయేనభైయేనిమిది ఈపాస్ బుక్స్ ఇచ్చామని తెలిపారు. ఈ గ్రామానికి ఐదువేల మూడువందల అరవై మూడు ఎకరాల పంతొమిది సెంట్ల భూమి వుందని తెలిపారు,ఎనమిది వందల ముప్పై నాలుగుమంది పట్టాదారులు ఉన్నారని తెలిపారు. ఈ గ్రామనికి ఏడువందల తొంబ్బై రెండు రేషన్ కారడ్స్ వున్నాయని తెలిపారు. కొత్త బియ్యం కార్డులకీ ఇరభై తొమ్మిది అప్లై చేసుకోగా నలుగురికి కొత్తకారడ్స్ వచ్చాయని తెలిపారు. వెలుగు ఏపియం ఆయ్యమ్మ మాట్లాడుతు గ్రామములో యాభైరెండు పొదుపు గ్రూపులు ఉన్నాయని తెలిపారు. పొదుపు సంఘశీలో సభ్యులుగా ఉన్న వారి పిల్లలకు తొభ్భైముడుమందికి స్కాలర్ షిప్స్ మంజూరైనాయని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ జ్యోతిబాయ్ మాట్లాడుతు ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటికి అందించామని తెలిపారు. స్వచ్ఛభారత్ క్రింద అందరికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి కృషిచేసి మలవిసర్జన రహిత గ్రామంగా చేశామని చెప్పారు.ఉపాధిహామీ ఏపీఓ మాట్లాడుతు 2018 అందరికి ఉపాధిహామీ కింద పని కల్పిస్తామని తెలిపారు. ఐసీడీఎస్ సూపర్ వైజార్ వరలక్మి మాట్లాడుతు గర్భిణిలకు శ్రీమంతాలు, బాలింతలకు అన్నప్రసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కృషీద్బీ,తులసి, హైమావతి, శ్యామల, సుజాతమ్మ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను తెలుసుకునే సీఎం



సమావేశంలో మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

ఆస్పరి,జనవరి, 06, మనంన్యూస్: చంద్రన్న భీమా పథకంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి ఒక్క పేదవాడికి అండగా ఉంటారని టిడిపి జిల్లా అద్యక్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆస్పరి మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో నిర్వహించిన స్పెషల్ అధికారి చెంగలరాయుడు ఆద్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాలివాహన సంఘం చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడు, జడ్పీటిసి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, ఎస్సీసెల్ మెంబర్ ఆకెపోగు ప్రభాకర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు చంద్రన్న భీమాతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి కుటుంబానికి అండగా నిలిచారని గతంలో ఇంటి పెద్ద ఏదైనా ఉపద్రవం జరిగి మరణిస్తే వారికి కేవలం 30వేలు మాత్రమే ఇచ్చేవారని వారి కుటంబం రోడ్డున పడాల్సి వచ్చేదని కాని తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన పిదప కుటుంబంలో ఎవరు మరణించినా ప్రమాద భీమా అయితే 5 లక్షలు 58 ఏళ్ల లోపు మరణిస్తే 2 లక్షలు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేశారని అన్నారు. అలాగే ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేశామని 1.5 లక్షలు ఇంటికి మంజూరు చేశామని అన్నారు. నూతన సంవత్సరంలో 4.5లక్షల పెన్సన్‌లు, 2 లక్షలుకు పైగా రేషన కార్డులు మంజూరు చేశామని రాష్ట్రంలో ప్రతి పేదవాడి కష్టాన్ని తెలుసుకోవడానికి జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించి అధికారులను ఆయా గ్రామాలకు పంపి సమస్యలను ప్రబుత్వానికి పంపేటట్లు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. అనంతరం తుగ్గలినాగేంద్ర, వీరభద్రగౌడులు మాట్లాడుతూ వైఎస జగన్ ఎన్ని కుతంత్రాలు పన్నినా ముఖ్యమంత్రి కాలేరని రుణామాఫి సాధ్యం కాదని నేడు మాఫి చేస్తానని చెబుతున్నారని లేనిపోని వరాలు కురిసిస్తున్నారని జగన్‌నుప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. అనంతరం చంద్రన్న భీమా కింద మరణించిన రంగ న్న భార్య అద్దాల కృష్ణవేణికి చంద్రన్న భీమా చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సలింభాష, వ్యవసాయ అధికారి మునెమ్మ, డి.టి. శ్రీనివాసులు, ఎంఈఓ లక్ష్మన్నరావు, కారుమంచి సర్పంచ్ యంకమ్మ గ్రామస్తులు ఆత్మానంద, రంగస్వామి, సోమప్ప తదితరులు పాల్గొన్నారు.



అధికారులు, నాయకులు ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

ఏడాదిగా నిరుపయోగంగా వున్న లేత్ మిషన్

నందికొట్కూరు 06 మనంన్యూస్ నందికొట్కూరు సిరికల్చరు ఎంఈటి కొర్చులో లేత్ మిషన్ యేడాదిగా నిరుపయోగంగా వుండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నరు.ఈకొర్సులో 58మంది విద్యార్థులు వున్నరు. కంపెనివారు మిషన్ పంపించారు కాని దాని పని చేసేవిదానం చూపించక పోవడంవల్ల లక్షల రుపాయల మిషను మూలపడింది. విద్యార్థులు ఈకొర్చుపట్ల ఆసక్తి చూపిస్తున్నరు.అదికారులు చర్యలు తీసుకొని అబివృద్ధి చేయలని పలువురు కొరుతున్నరు.

21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



జిల్లా మహాసభల వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న సిపియం నాయకులు

సి.బెళగల్ ,జనవరి 06 (మనం న్యూస్) : మండల కేంద్రంలో సిపియం పార్టీ నాయకులు సిపియం పార్టీ 21వ జిల్లా మహాసభలు ఈ నెల 10,11,12 జరుగును కావున ఈ మహసభలను జయప్రదం చేయాలని కోడుమూరు నియోజకవర్గం డివిజన్ కార్యధర్శి జె.మోహన్ మండల ప్రజలకు మరియు మండల సిపియం పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. మరియు సిపియం పార్టీ జిల్లా మహాసభలను తెలుపు వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సిపియం పార్టీ జిల్లా మహాసభలు ఆలూరు లో జరుగునని ఆయన తెలిపారు. ఈ సభలలో జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యలపై ,పెండింగ్‌లో ఉన్న ఎత్తిపోతల పధకాలపై ,సాగు ,త్రాగు నీటి ప్రాజెక్టులపై ,జిల్లాలో రైతాంగం ఎదుర్కోంటున్న సమస్యలపై , ఈ మహాసభలలో చర్చించి తీర్మాణాలు చేస్తామని ,వాటి పరిస్కారం కొరకు భవిష్యత్ ఉద్యమాల కార్యక్రమాలు రూపొందించుకుంటామని ఆయన అన్నారు. కావున 10వ తేదీన భహిరంగ సభ ఉంటుందని అన్నారు. మరియు 11,12 వతేదీల లో ప్రతినిధుల సభ ఉంటుందని ఆయన అన్నారు.కావున ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ కార్యధర్శి యస్. ఇబ్రహిం , హమాలీలు టి.జైలు, యస్ .మాబు, కే.ఉషేన్ , సిపియం నాయకులు యస్.ఇబ్రహిం (యస్‌యఫ్ఐ), తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్ఇఓ

కొత్తపల్లె, జనవరి 06 (మనం న్యూస్) : మండల కేంద్రమైన కొత్తపల్లిలోని ఎమ్ఆర్‌సి కార్యాలయం నందు శనివారం మండల శాఖ ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్, డైరీని మండల విద్యాశాఖాధికారి శ్రీరాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల స్పందించడంలో యుటిఎఫ్ తగిన పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే ఉపాధ్యాయులు అందరూ బాగా కృషి చేసి మండల విద్యాభివృద్ధికి తోడ్పడవలెనని తెలియజేశారు. యుటిఎఫ్ నాయకులు ఎస్. బాలాజి రావు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు పిఆర్‌సి 2015 బకాయిలు చెల్లించాలని, సిపియస్ విధానాన్ని రద్దు చేయాలని, డిఎస్సీని ఎపిపిఎస్‌సికి అప్పగించవద్దని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనకు ఎల్లప్పుడు యుటిఎఫ్ క్రియాశీల పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పి.వి.రమణ, జె.సోమ శేఖర్, కె.లోకేంద్ర నాథ్, ఎస్‌యండి. ఇషాక్ బాష, ఎస్.మల్లికార్జున శర్మ, ఎ.సుబ్బారెడ్డి, డి.నాగరాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

అధికారులపై మండిపడ్డ

మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు




రైతుల సమస్యలు తెలుసుకుంటున్న మీనాక్షినాయుడు, సమావేశంలో మాట్లాడుతున్న మీనాక్షినాయుడు,

ఆదోనిరూరల్, జనవరి6 (మనం న్యూస్): ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అధికారులకు ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని పెద్ద తుంబళం గ్రామంలో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పింఛన్లు, రుణమాఫీ, ఎన్టీఆర్ గృహనిర్మాణాలు మంజూరు, బ్యాంకు రుణాలు లాంటి సమస్యల ను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారుల పై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ పథకాలు ప్రజలు తెలిపి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించా లని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, ఇందులో భాగంగానే అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేదుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా కాని, అర్జీల రూపంలో అధికారులకు తెలపాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన చంద్రబీమా పథకం అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాధారణ మరణానికి రూ.2లక్షలు, ప్రమాదంలో మరణించిన వారికి రూ.5లక్షలు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. అలాగే పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు, డ్వాక్రా రుణాలు, రైతు రుణమాఫీ వంటివి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనం ఒక్క చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్త పింఛన్లు, కొత్త రేషన్‌కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత లోటు బడ్జెట్‌లోను ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. రైతుల రుణమాఫీ, డ్వాక్రా సంఘాల రుణమాఫీతో పాటు అనేక సంక్షేమ పథకాలను టిడిపి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణియానమ్మ, సిడిపివో శాంతిదుర్గ, ఎంపిపి పద్మావతి, సర్పంచ్ లక్ష్మి, వైస్ ఎంపిపి రాజేశ్వరి, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, దేవేంద్రప్ప, రామస్వామి, మురళి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

420 నాయకులను ప్రజలు నమ్మరు: సోమిశెట్టి



కార్యక్రమంలో మాట్లాడుతున్న సోమిశెట్టి



వృద్ధురాలికి రేషన్‌కార్డును పంపిణీ చేస్తున్న దృశ్యం

పెద్దకడబూరు,జనవరి06(మనంన్యూస్): ప్రజాసంకల్పయాత్ర అంటూ రాష్ట్రంలో పాద యాత్ర చేస్తున్నా 420 నాయకులను ప్రజలు నమ్మరని జిల్లా టీడీపీ అధ్యక్షుడు,కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు విమర్శించారు.శనివారం మండలపరిధిలోని కంబళదిన్నె గ్రామంలో జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్న అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న చంద్రబాబును విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా నదుల అనుసంధానంతో రాష్ట్రాన్ని సస్యశ్యామం చేస్తున్న ముఖ్యమంత్రి చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎవరో కూడా ప్రజలకు తెలియదన్నారు.వైసీపీ నాయకుల కు ఎన్నికల్లో గెలవడమే కాని ప్రజల సమస్యలు పట్టవన్నారు.ప్రజల అండదండలు టీడీపీకే ఉంద న్నారు. మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జి తిక్కారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమపథకాలను అందేలా చేస్తానన్నారు. అందుకు ప్రతి గ్రామ నా యకుడు నిస్వార్థంతో సహకారం అందించాలని పిలుపునిచ్చారు. గ్రామానికి రక్షిత మంచినీరు అం దించి ఆదుకోవాలని గ్రామస్తులు వారికి విన్నవిం చారు. గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం కారణం గా మంచినీటి పథకాలు నిరుపయోగంగా మారు తున్నాయని వారు వాపోయారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్నబీమా, సంక్రాంతి కానుక లను, విద్యార్థులకు బహుమతులను అందజేశా రు. అలాగే గర్భవతులకు సీమంతాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి రమాకాంతరెడ్డి, కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, ఎంపీడీఓ వరప్రసాద్‌రావు, ఆర్ఐ ఆదాము, ఏపీఎం పుష్పావతి, ఏఈ గోవిందు,గ్రామ టీడీపీ నాయకులు గోవిందు, భీమరాయుడు,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రధానరోడ్డుపై విచ్చలవిడిగా గోవులు

ఆకలితో కాగితాలు, ప్లాస్టిక్ కవర్లతో నెమరు



తీరని ఆకలితో సేదతీరుతున్న గోవులు

మంత్రాలయం ప్రతినిధి జనవరి06(మనంన్యూస్): మంత్రాలయంలో ప్రతిదీ విశేషమే. శ్రీమఠంలో అధికా రుల నిర్ణయాలు, పోలీసులు అమలు చేస్తున్న లా అండ్ ఆర్డరు విధానాలు, వ్యాపార స్తుల కార్యకలాపాలు, వసతి గృహాల నిర్వాహకుల పోకడ లు ఆటోవాలాల ఆగడాలు, దోపిడీదొంగల స్వైర విహారాలు, అక్రమ ఇసుక రవాణా మాఫియా పైరవీలు అబ్బో చెప్పుకుంటూ పోతే చాంతాడే అవుతుందీ భాగోతం. ఇందరు అన్ని చేస్తున్నా పట్టించుకొనే నాథుడు కరువైనాడని భావిం చిన గోమాతలు సైతం ఆకలి కడుపులతో రోడ్డెక్కి దుకాణాల ముందు కాగితా లను, సెల్ల ముందు ప్లాస్టిక్ కవర్లను, ఆకులల ములను తింటూ అనారోగ్యా నికి గురై రేయింబవళ్లు రోడ్లపై దయనీయంగా సేదతీరుతున్నా వాటి యజమానులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ కారణంగా మంత్రాలయం సర్కిల్లో తరచూ గోవుల వల్ల యాత్రికులు ఇబ్బందులు పడుతున్నారు. అప్పుడప్పుడు ట్రాఫిక్ కూడా జామ్ అవుతోందిమరి.

జన్మభూమిని అడ్డుకున్న పాండవగల్ గ్రామస్థులు

-సమస్యలను పరిష్కరించేంత వరకు గ్రామంలో అడుగుపెట్టనివ్వం

-మీనాక్షినాయుడు హామీతో శాంతించిన ప్రజలు



ఆదోనిరూరల్, జనవరి6 (మనం న్యూస్): సమస్యలను పరిష్కరించిన తరువాతే జన్మభూ మి కార్యక్రమాన్ని చేపట్టాలని నిరసిస్తూ పాండవగల్ గ్రామస్తులు, రైతులు ఆందోళన చేపట్టారు. శనివారం పాండవగల్ గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించేందుకు తహశీల్దార్ శ్రీనాథ్ బృందం రాగా, గ్రామ ముఖద్వారం వద్దే బైఠాయించి అధికారులను అడ్డుకు న్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపిన తరువాతే గ్రామంలోకి ప్రవేశించాలని నిరసన తెలుపుతూఅధికారులు వాహ నాలకు అడ్డంగా కూర్చున్నారు. ఈ విషయం తెలుకున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అక్కడికి చేరుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. అధి కారులతో మాట్లాడి మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవచూపి గృహనిర్మాణాలు పూర్తయిన వారికి బిల్లులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతు రుణమాఫీ గత 2 రోజులుగా చర్చిస్తున్నామని తప్పకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని ఏవో పాపిరెడ్డికి తెలిపారు. అనంత రం అధికారులు జన్మభూమి కార్యక్రమం నిర్వహించి వారి అర్జీలను స్వీకరించారు.

సిపియం జిల్లా మాహసభలను జయప్రదం చేయండి



తుగ్గలి, జనవరి6 (మనం న్యూస్): ఈనెల 10నుంచి 12వతేది వరకు ఆలూరులో నిర్వహించనున్న భారత కమ్యూనిష్టుపార్టీ (సిపియం) జిల్లా మాహసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ నాయకులు శ్రీరాములు కోరారు. ఆపార్టీ నాయకులు కొండారెడ్డి, రంగరాజుతో కలసి జిల్లా మాహసభల వాల్ పోస్టర్లను తుగ్గలిలో విడుదల చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరం పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా మహాసభలకు రాష్ట్ర, జిల్లా పార్టీ నేతలు హజరవుతారని తద్వారా పార్టీ నాయకులు, కార్య కర్తలు, విద్యార్థి సంఘాలు అధిక సంఖ్యలో తరలివచ్చి మహా సభలను విజయవంతం చేయాలన్నారు.

పాఠశాలల్లో విద్యా వికాసాన్ని మరింత పెంపొందించుకోవాలి



తుగ్గలి, జనవరి6 (మనం న్యూస్): పాఠశాలల్లో విద్యా వికాశాన్ని మరింత పెంపొందించుకోవలసి బాధ్య త మనందరిపై ఉందని తుగ్గలి, జొన్నగిరి, పగిడిరా యి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రదానోపాధ్యాయులు నరసింహారెడ్డి, రమేష్, షరీఫ్ అన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యా వికాసం అనే కార్యక్రమంపై ఆయా పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ బడిఈడు పిల్ల లంత బడిలో ఉండేలా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభు త్వ పాఠశాలలకు ధీటుగా ప్రవేట్ పాఠశాలల్లో విద్యాను అందించేందుకు ఉపాద్యాయులు కృషి చేయాలన్నారు. అలాగే విద్యార్దులకు అర్థమయ్యే రీతిలో ఉపాద్యాయులు పాఠాలు బోధించాలన్నారు. ప్రతి విద్యార్థి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు ఈకార్యక్రమములో ఆయా గ్రామాల విఆర్ఓలు నాగేంద్ర, రామాంజినాయక్, జయరామిరెడ్డి మరియు ఉపాద్యాయులు జాకీర్ హుసేన్, ప్రసాద్‌బాబు, లోక్‌నాథ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో దేశం నాయకుడి వీరంగం

నిలదీసిన గ్రామస్తుడిపై ముష్టిఘతాలు



ఎద్దుల ఈరన్నపై దాడి చేస్తున్న టీడీపీ గ్రామ అధ్యక్షుడు



గ్రామస్తులతో వాగ్వివాదం చేస్తున్న దృశ్యం

పెద్దకడబూరు, జనవరి06 (మనంన్యూస్): మండలపరిధిలోని జాలవాడి గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆ గ్రామ టీడీపీ అధ్యక్షుడు ముక్కన్న వీరంగం సృష్టించా డు. జన్మభూమి అంటేనే ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు కాని గ్రామపెత్తనం నాదే అన్నట్లు ప్రజాసమస్యలపై అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులతో అన్ని తానై వాగ్వివాదంకు దిగాడు.పైగా ఎద్దుల ఈరన్న అనే వ్యక్తి బేసేమట్టం వరకు ఇంటినిర్మాణం చేపట్టిన అధికారుల ఇళ్ల మంజూరు చేయడం లేదని వినతిపత్రం ఇవ్వడానికి వస్తే ఆయనపై ఏకంగా దాడి చేసి తన ప్రతాపంను చూపించారు. దీంతో కొద్ది ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసుల రంగప్రవేశంతో గొడవ సద్దుమనిగింది. ఇలాంటి గ్రామనాయ కుడి చేతలతో పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, అలాంటి నాయకుడికే పార్టీ పెత్తనం కడుతున్నారని కార్యకర్తలు వాపోయారు.

ఇస్కాలకు ఎత్తిపోతల పథకం మంజూరయ్యేనా..?

భూగర్భ జలాలు లేక ఎండిపోతున్న బావులు
ప్రశ్నార్థకంగా మారిన 40వేల ఎకరాల సాగు

పాములపాడు, జనవరి 06, మనం న్యూస్: నీటిని ఎత్తిపోసి బీడు భూములకు సాగునీరు అందించడమే ఎత్తిపోతుల పథకం మఖ్య ఉద్దేశం. బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకూ ఆంధ్రప్రదేశ్ చిన్న నీటి పారుదల ఆభివృద్ధి సంస్థ ఎత్తిపోతుల పథకాలను మంజూరు చేస్తోంది.అయితే కొన్నేళ్ల నుంచి మండలంలోని ఇస్కాల ఎత్తిపోతుల పథకాలను మంజూరు కోసం ఆ గ్రామ రైతాంగం ఎదురుచూస్తోంది. ఎత్తిపోతుల పథకం మంజూరయ్యేనా... అని రైతన్నలో ఆందోళన నెలకొంది. పాములపాడు మండలం నందు శ్రీశైలం ప్రాజెక్టు నిర్మించడం వల్ల గతంలో ఉన్నటువంటి పాములపాడులోని అనేక గ్రామాలు, వేల ఎకరాలు నీటి ఆయకట్టులో ఉన్నటువంటి భూములతో సహా పూర్తిగా మునిగిపోవడం జరిగింది. తరువాత ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, భానకచెర్ల రెగ్యులేటర్లల నిర్మాణం జరపడం వల్ల పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి బానకచెర్ల రెగ్యులేటర్ వరకు శ్రీశైలం కుడిగట్టు కాలువ 100అడుగుల లోతులో మూడు సార్లు వెడల్పు తీయడం వలన పాములపాడు మండలంలో ఉండే భూగర్భ జలాలు తెలుగుగంగ కాలువలోకి పోయి బావులు అన్నియు ఎండిపోయి వ్యవసాయానికి నీరు లేక త్రాగడానికి నీరు లేక ఉన్న సందర్భంలో 30సంవత్సరాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మెట్ట ప్రాంతంలో ఎస్ఆర్ఎంసి నుంచి శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం నిర్మించి 40వేల ఎకరాలకు సాగునీరు అందించవలెనని పోరాటాలు నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని గ్రామాల్లో లింగాల 4500ఎకరాలు, చెలిమిల్ల 4500ఎకరాలు, ఇస్కాల 2500ఎకరాలు, క్రిష్ణారావు పేట, రుద్రవరం,జూటూరు, మిట్టకందాల గ్రామాలకు సంబంధించి మెట్ట భూమి దాదాపు 18000ఎకరాలకు నీరు అందించాలనే డిమాండ్‌తో సిపిఎం ఉద్యమం కొనసాగించింది. అప్పటి ముఖ్యమంత్రులు ఎన్‌టి రామారావు, భాస్కర్ రెడ్డి మరియు చంద్రబాబు నాయుడును అనేక సందర్భాలలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.


మాట్లాడుతున్న సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు

తరువాత ఈ పోరాటాల ఫలితం డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సర్వే జరిగిన లింగాల, చెలిమిల్ల, ఇస్కాల గ్రామాలకు గాను లింగాల, చెలిమిల్ల గ్రామాలకు మాత్రమే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ఇచ్చి ఇస్కాలనువదలిపెట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇస్కాల గ్రామ రైతాంగం దృష్ట్యా ఇస్కాల ఎత్తిపోతల పథకాన్ని మంజూరూ చేయాలని వారు కోరుకుంటున్నారు.

ఇస్కాల లిప్టు ఇరిగేషన్‌కు అనుమతి మంజూరూ చేయాలి

సీఎం చంద్రబాబు నాయుడు సిద్ధాపురం లిప్టు ఇరిగేషన్ ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా ఇస్కాల లిప్టు ఇరిగేషన్‌కు అనుమతి మంజూరూ చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నాము. – సిపిఎం రామేశ్వర రావు

వర్షధారం, బోరు బావులపైనే రైతులు ఆధారపడ్డారు

ఇస్కాల గ్రామంలో కూరగాయాల సాగును విస్తారంగా చేపట్టుతారు. టమోటా, బెండ, ఉల్లి, మట్టికాయ, వంకాయాలతో పాటు తోటలు, ఇతర పంటలు వేస్తారు.ఎత్తిపోతల పథకం వస్తే పుష్కలంగా రెండు లేక మూడు పంటలను పండించవచ్చును. – రైతు, వెంకటేశ్వర రావు

ఆలయ నిర్మాణానికి తిక్కారెడ్డి రూ.లక్ష విరాళం

కౌతాళం, జనవరి6 (మనం న్యూస్): మండల పరిధిలోని సుళేకేరి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బనశంకరీదేవి ఆలయ నిర్మాణానికి మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి రూ.లక్ష విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని శని వారం రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య, మా జి ఉరుకుంద ఈరన్న చైర్మన్ చెన్నబసప్ప, మండ ల టిడిపి నాయకుడు సుధీర్‌రెడ్డిలు, ఆలయ కమిటి నిర్వాహకులు గ్రామపెద్దలకు అందజేశారు. ఈ సంద ర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మంత్రాల యం నియోజవకవర్గంలో ఆలయాల అభివృద్ధికి తిక్కారెడ్డి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తార న్నారు. ప్రతిఒక్కరు సోదర భావంతో శాంతియుతం గా ఉత్సవాలను జరుపుకో వాలన్నారు. కార్యక్ర మంలో సింగిల్‌విండో ఉపా ధ్యక్షుడు వెంకటపిరాజు, సర్పంచ్ నాగిరెడ్డి, ఎంపిటి సి దేవిరెడ్డి, గ్రామ పెద్దలు ఈరన్న, బుడదొడ్డప్ప, వెంకోబ, టిడిపి నాయకులు రామలింగ, నీలకం ఠారెడ్డి, శ్రీధర్, గుండప్పలు పాల్గొన్నారు. అనంతరం టిడిపి నాయకులను గ్రామ నాయకులు శాలువా పూలమాలలతో సత్కరించారు.


విరాళం అందిస్తున్న టిడిపి నాయకులు

కరువు రహిత రాష్ట్రమే చంద్రబాబు ధ్యేయం

కౌతాళం, జనవరి6 (మనం న్యూస్): నవ్యాంధ్రప్రదేశ్‌ను కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎరిగేరి, తొవి గ్రామాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి తిక్కారెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినా మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికే ఎల్లవేళలా పాటుపడుతున్నామన్నారు. ఇక్కడి నుండి రెండు సార్లు బాలనాగిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినా ప్రజల సమస్యలను మాత్రం తీర్చలేదన్నారు. రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్‌లోను ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవే ర్చిన ఘనత టిడిపికే దక్కిందన్నారు. కేవలం ముఖ్యమంత్రి కుర్చీ కోసమే వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల ఆశీస్సులతో మరో 20 ఏండ్లు తెలుగుదేశం పార్టీనే అధికారంలో ఉంటుందన్నారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం చంద్రబాబుతో మాట్లాడుతున్నామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు వంద కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. కౌతాళం మండలంలో అత్యదికంగా నిధులను ఎరిగేరి గ్రామానికి కేటాయించామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.80లక్షలతో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలను ఏర్పాటు చేయగా రూ.15లక్షలతో ఆరోగ్య ఉపకేంద్రాన్ని, రూ.21లక్షలతో 3 అంగన్‌వాడి కేంద్రాలను మంజూరు చేశామన్నారు. దాదాపు 40 లక్షలను నీరు–చెట్టు కింద వ్యయం చేసి వంకలలో పూడికతీత పనులను చేపట్టామన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పించన్లను రేషన్‌కార్డులను ఏన్టీఆర్ గృహాలను మంజూరు చేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు సైతం ఎవరు అభివృద్ధి చేస్తున్నారో గమనించాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి ఏనాడూ గ్రామాలలో తిరిగి ప్రజల సమస్యలు వినలేదన్నారు. తాను ఓడినా పలుమార్లు గ్రామాలలో పర్యటిస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. 2019 ఎన్నికల్లో తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంత్రాలయం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం లబ్దిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య, ఉరుకుంద ఈరన్న మాజి చైర్మెన్ చెన్నబసప్ప, ఎంపిపి లక్ష్మి, తెలుగుయువత జిల్లా కార్యదర్శి సురేష్‌నాయుడు, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడివో బంగారమ్మ, ఈవోఆర్‌డి సూర్య నారాయణ, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు వెంకట పతిరాజు, మండల టిడిపి నాయకుడు సుధీర్‌రెడ్డి, ఎస్సై సుబ్రమణ్యంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు చంద్రశేఖర్, నర్సన్న, మండల టిడిపి నాయకులు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి, చంద్రన్న కానుకలను పంపిణి చేస్తున్న తిక్కారెడ్డి

నాయకుల సేవలో అధికారులు-మండుటెండలో ప్రజలు


ఎండలో కూర్చున్న మహిళలు

పెద్దకడబూరు,జనవరి06 (మనంన్యూస్): జన్మభూమి వేదిక వద్ద అధికారులు నాయకుల సేవకే పరిమిత కావడంతో కార్యక్రమానికి వచ్చిన ప్రజలను పట్టించుకునేవారే లేరు.వారికి సరైన ఏర్పాట్లను చేయడంలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. శనివారం మండలపరిధిలోని కంబళదిన్నె గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళ,వృద్దులు,వికలాంగులు వచ్చారు.అయితే అధికారులు వారికి సరిపడా ఏర్పాట్లను చేయకపోవడంతో సగం మంది మండుటెండలో కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నాం 2 గంటల వరకు ఎండలోనే కూర్చున్నారు.జన్మభూమి కార్యక్రమం కోసం ప్రభుత్వం లక్షల రూపాయలను ఖర్చు చేస్తున్న కనీసం వారికి నీడ కల్పించాలన్న ఆలోచన అక్కడి అధికారులకు లేకపోవడం గమనార్హం.

ఎరిగేరిలో క్రికెట్ టోర్నమెంట్

కౌతాళం, జనవరి6 (మనం న్యూస్): మండల పరిధిలోని ఎరి గేరి గ్రామంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మండ ల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వీరేశ్, అంజి, గోవిందు, నాగరాజులు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఉలిగయ్య, మాజి ఉరుకుంద ఈరన్న చైర్మన్ చెన్నబసప్ప, కౌతాళం సింగిల్‌విండో ఉపాధ్యక్షులు వెంకటపతిరాజుల సహకారంతో ఈ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. మొదటి బహుమతిగా రూ.20,016, రెండవ బహుమతిగా రూ.10,016లను పంపిణి చేస్తామన్నారు. రూ.700 ఎంట్రీ ఫీజ్‌గా చెల్లించి అర్హులైన జట్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9666560205, 9666474899 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

నవ్యాంధ్ర సాధనే జన్మభూమి లక్ష్యం



తుగ్గలి, జనవరి6 (మనం న్యూస్): నవ్యాంధ్ర సాధనే జన్మభూమి మాఊరు లక్ష్యమని నోడల్ అధికారి చెన్నయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి తెలిపారు. శనివారము మండల పరిధిలోని పగిడిరాయి, కడమకుంట్ల గ్రామాలలో ఆ గ్రామాల సర్పంచులు మొట్టి రామలక్ష్మి, ఊటగంటి సునిత అధ్యక్షతన 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం గ్రామసభలను ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న మౌళిక సమస్యలతో పాటు ప్రజా సమస్యల పరిస్కారం కోసం గ్రామసభలను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు, రేషన్‌కార్డులు, ఫించన్లు అందజేయడం జరుగుతుందన్నారు. అంధ్రప్రదేశ్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ వెంకటలక్ష్మి, యంఇఓ రామా వెంకటేశ్వర్లు, ఏఎస్ కళాశాల కరస్పాండెంట్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గుర్రాల వెంకటరెడ్డి, జూనియర్ కళశాల ప్రిన్సిపాల్ తిమ్మప్ప, కావలి శ్రీనివాసులు, జనార్దన్, ఏపిఓ మాధవశంకర్, ఏఓ క్రిష్ణకిశోర్‌రెడ్డి, ఆర్ఐ మాధవ, సిహెచ్‌ఓ ఇస్మాన్‌బాషా, గుండుమయ్య, శివరాముడు, రంగయ్య, కిరణ్ మరియు వివిధ శాఖల అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను అందిస్తున్నాం

మంత్రి పరిటాల సునీత

రాప్తాడు, జనవరి 6 మనం న్యూస్ : పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ అందిస్తున్నామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత తెలిపారు. 5వ విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమం శనివారం మధ్యాహ్నం రాప్తాడు మండలం హంపాపురం గ్రామంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పరిటాల సునీతతోపాటు జిల్లా కలెక్టర్ వీరపాండియన్‌లు కలిసి.. రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.8 లక్షల వ్యయంతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ భవనాన్ని, రూ.40 లక్షలతో జెడ్పీ హైస్కూలు నుంచి బీసీ హాస్టల్ వరకు నిర్మించిన సీసీ రోడ్డును, రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. అనంతరం రైతు పథం లబ్ధిదారునికి ట్రాక్టర్‌ను పంపిణీ చేసి ట్రాక్టర్‌లో డ్రైవింగ్ సీటులో కూర్చున్నారు. జన్మభూమి సభలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనలు, వివిధ శాఖల స్టాల్స్‌ను మంత్రి పరిశీలించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు మంత్రి నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హంపాపురం గ్రామంలో సీసీ రోడ్లు, గ్రామ సచివాలయం, కమ్యూనిటీ భవనం తదితర మౌళిక వసతులకు ప్రారంభోత్సవాలు చేసి వచ్చామన్నారు. ప్రభుత్వం గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనతోపాటు పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్నామన్నారు. ఈ పంచాయతీలో 293





మందికి పింఛన్లు, 846 మందికి మూడు విడతల్లో 5.66 కోట్ల రైతు రుణమాఫీ, 926 మంది రైతులకు రూ.1.71 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ, 75శాతం రాయితీతో విత్తన వేరుశనగ అందించామన్నారు. ఇంకా రైతు పథం పథకం కింద 3 పెద్ద, 3 చిన్న ట్రాక్టర్లను ఇచ్చామన్నారు. రెండు విడతల్లో 35 సంఘాలకు చంద్రన్న పసుపు కుంకుమ కింద 20.76 లక్షలు, 35 సంఘాలకు వడ్డీ మాఫీ రూ.15.96 లక్షల మాఫీ చేశామన్నారు. 56 గృహాలకు గాను రూ.84 లక్షలు మంజూరు చేశామన్నారు. రూ.28 లక్షలతో 405 పంట కుంటలు నిర్మించామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కింద 14 మందికి రూ.22.50 లక్షలు, బీసీ కార్పొరేషన్ కింద 6 మందికి రూ.6 లక్షలు, కాపు కార్పొరేషన్ ద్వారా ఒకరికి రూ.2లక్షలు లబ్ధి కల్పించామన్నారు. అన్నా అమృత హస్తం, బాలామృతం, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ వైద్య సేవ, ఉచిత డయాలసిస్, చంద్రన్న సంచార చికిత్స, మహాప్రస్తానం లాంటి పథకాల ద్వారా లబ్ధి కల్పిస్తున్నామన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వివిధ లబ్ధిదారులకు రుణమాఫీ పత్రాలు, చందన్న కానుకలు, రైతులకు, ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. అలాగే వ్యాసరచన, వకృత్వ, నీతి సూత్రాలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర జన్మభూమి పరిశీలకులు రవికుమార్, ఇంజనీరింగ్ చీఫ్ కిశోర్‌కుమార్, ధర్మవరం ఆర్డీవో బాలానాయక్, జెడ్పీ సీఈవో శోభాస్వరూపరాణి, నియోజకవర్గ స్పెషలాఫీసర్ వెంకటేశ్వర్లు, డ్వామా, ఐసీడీఎస్ పీడీలు, డీపీవో, వ్యవసాయ శాఖ జేడీ, ఉద్యాన శాఖ డీడీ, సర్పంచ్ గోపాల్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పింఛన్లు కావాలంటే అధికారుల చుట్టూ తిరగాలా?

యాడికి 6, మనం న్యూస్ : మండల పరిధిలోని చిక్కేపల్లి, నిట్టూరు పంచాయతీల్లో శనివారం తహసిల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత చిక్కేపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించగా వృద్ధులు పింఛన్లు కావాలన్నా, సమస్య చెప్పాలన్నా మీ చుట్టూ తిరగాలా అంటూ అధికారులపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. తగుదునామ్మా అంటూ వచ్చి గ్రామంలో సమస్యలున్నాయా అంటూ ఎలా అడుగుతున్నారంటూ అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్య క్తం చేశారు. చేసేదేమి లేక గ్రామ సభ ముగించి అధికారులు వెనుతిరిగారు. తరువాత నిట్టూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించి చంద్రన్న కానుక పంపిణీ చేసి సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ వేలూరు రంగయ్య, ఎంపీడీఓ యోగానందరెడ్డి, ఈఒ నరసింహారెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవ్‌టీజర్లపై నిఘా వేయండి

అనంతపురం రేంజ్ డీఐజీ, జిల్లా ఎస్పీ



అనంతపురం, జనవరి 6 మనం ప్రతినిధి : అమ్మాయిలను సతాయించే ఈవ్‌టీజర్లపై గట్టి నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లావ్యాప్తంగా అమ్మాయిలను వేధించిన ఆకతాయిలను ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం ఆయా సబ్ డివిజనల్ పోలీసు కేంద్రాల్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. గడిచిన వారం రోజుల్లో జిల్లావ్యాప్తంగా మహిళా రక్షక్ బృందాలు తీసుకున్న చర్యలను ఎస్పీ సమీక్షించారు. మహిళా రక్షక్ బృందాలు సబ్ డివిజన్ కేంద్రాలతోపాటు ముఖ్య పట్టణాల్లోని విద్యాసంస్థలు, ఆర్టీసీ బస్టాండ్లు, పార్కులు, రైల్వేస్టేషన్లు, వసతి గృహాల వద్ద మఫ్టీలో ఉంటూ నిఘా పెట్టారు. గత వారం రోజుల్లో జిల్లావ్యాప్తంగా 25 మంది ఈవ్‌టీజర్లను పట్టుకుని వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.

మహిళా రక్షక్ బృందాల పురోగతి

అనంతపురం సబ్ డివిజన్ – జిల్లా కేంద్రంలోని వివిధ విద్యాసంస్థలు, పార్కుల వద్ద నిఘా ఉంచి అమ్మాయిలను వేధిస్తున్న ఏడుగురు ఈవ్‌టీజర్లను మహిళా రక్షక్ బృందాలు పట్టుకున్నాయి. వీరిని స్థానిక మహిళా కౌన్సెలింగ్ కేంద్రానికి రప్పించి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతపురం డీఎస్పీ వెంకటరావు, అడ్వకేట్ పరిటాల శైలజ, ఎస్ఎస్‌బీఎన్ రిటైర్డు ప్రిన్సిపల్ నిర్మలమ్మ, ఇందిర, మహిళా ఎస్ఐ మున్వర్‌సుల్తాన్, ఎస్ఐ రాజారెడ్డిల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ చేశారు. అమ్మాయిలను వేధించరాదని, సోదరభావంతో మెలగాలని సూచించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే పోలీసులు కేసులు నమోదు చేస్తారని తెలియపరిచారు. జిల్లా కేంద్రంలోని విష్ణుప్రియ హాస్టల్, నేషనల్ పార్కు, ప్రసాద్ స్కూలు, గిల్డ్ ఆఫ్ సర్వీస్ పాఠశాల, గాయత్రీ పాఠశాల, సైన్స్ మ్యూజియం, జాహ్నవి బాలికల హాస్టల్, ఎస్సీ బాలికల వసతి గృహం, బీసీ హాస్టల్ అరవిందనగర్, ప్రసాద్ కాన్సెప్ట్ స్కూలు, లోటస్ అకాడమీ, కెఎస్ఎన్ డిగ్రీ కళాశాల, కెఎస్ఆర్ కళాశాల తదితర సంస్థలకు ఈ బృందాలు వెళ్లి మహిళల చట్టాలపై అవగాహన కల్పించారు. అబ్బాయిల చేతుల్లో మోసపోకుండా ముందస్తుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చైతన్యం చేశారు. భవిష్యత్ లక్షా ్యన్ని నిర్దేశించుకుని ఎలా చేరువు కావాలో నూరిపోశారు. మహిళల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే డయల్ 100 కానీ, పోలీసు వాట్సాఫ్ నెంబర్ 9989819191 సమాచారం చేరవేయాలని సూచించారు. వివరాలు గోప్యంగా ఉంచడమే కాకుండా వెంటనే పరిష్కారం లభిస్తుందని తెలియజేస్తున్నారు. అమ్మాయిలకు సంబంధించిన ప్రైవేట్ హాస్టళ్లలో తప్పనిసరిగా రికార్డుల నిర్వహణ, మహిళా వాచ్‌మెన్, సీసీ కెమె రాల ఏర్పాటు చేసుకోవాలని వివరిస్తున్నారు. అంతేకాకుండా ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, ఇస్కాన్, బాబా మందిరం, శిల్పారామం తదితర ప్రాంతా లకు వెళ్లి నిఘా ఉంచారు. కళాశాలలు ఎగొట్టి పార్కులకు వెళ్లిన మైనర్ బాలి కలకు, విద్యార్థినీలకు కౌన్సెలింగ్ చేశారు. అలాగే కళ్యాణదుర్గం సబ్‌డివిజన్, కదిరి సబ్‌డివిజన్, గుంతకల్లు సబ్‌డివిజన్, ధర్మవరం సబ్‌డి విజన్, తాడిపత్రి సబ్‌డివిజన్, పెనుకొండ సబ్‌డివిజన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చారు.

కొత్తచెరువు మరువను పరిశీలించిన కలెక్టర్,పల్లె



జలహారతి నిర్వహిస్తున్న పల్లె, కలెక్టర్, ఎమ్మెల్యే ,

కొత్తచెరువు, జనవరి 6 మనం న్యూస్: కొత్తచెరు వు, బుక్కపట్నం ఉమ్మడి చె రువు అనంతపురం జిల్లాలోని అతిపెద్దదిగా పేరుగాంచిన చెరువు, ఈ చెరువు గత 13 సంవత్సరాలుగా నీరులేక ఎండి పోయి ఎడారిని తలపించింది. గత సంవ త్సరం బుక్కపట్నం పరిశీలించనడానికి వచ్చినప్పుడు చె రువునుచూసి తరించిపోయి ఇందులో ను ముళ్లపొ దలను కంపచెట్లను తొలగించేందుకు ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. అదేసమ యంలో కృష్ణాజలాలు పుష్కలంగ వుండటం ద్వారా హంద్రి నీవాను ఆసరగా తీసుకొని కొత్తచె రువు చెరువుకు కృష్ణాజలాలనుఅందించి చెరువు నింపి చెరువు కింద సాగుభూములకు ఎలాంటి లోటు లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేదనిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 11న ముఖ్యమంత్రి జలహారతి చేపడుతుండగా హంద్రినీవా కాలువల ద్వారా వచ్చునీరు ఇతర పిల్ల చెరువుకలు వెళ్లకుంఆడ నేరుగా కొత్తచెరువుకు వచ్చేవిదంగా ఎమ్మెల్యే చేయడం ద్వారా అనుకున్న సమయానికి ముందే చెరువు మరువ పారడంతో స్థానిక ఎమెలల్యే ప్రభుత్వ చీప్‌విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వీరపాండియన్ కొత్తచెరువమ్మ గుడివద్ద గంగపూజ నిర్వహించి ముఖ్యమంత్రి సభకు కావాల్సిన వసతులను సమీక్షించి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీప్‌విప్ పల్లెరఘునాథ్ రెడ్డి, కలెక్టర్ వీరపాండియన్, జెడ్పిటిసి మహాలక్ష్మి, ఎంపిపి వాణి తెలుగుదేశ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి లక్ష్మినారాయణ, స్థానిక నాయకు నాయకులు సురేష్‌రె డ్డి, మండల కన్వీనర్ దామోదర్, వేణు, నిసార్ అహ్మద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.